**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :161 గురువారం, జనవరి 9, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది: విశాఖ సభలో ప్రధాని మోదీ

**విశాఖలో కూటమి సభ**

**ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుందన్న ప్రధాని మోదీ**

**ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి**

**ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ**



విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని అన్నారు. చంద్రబాబు ప్రసంగంలోని ప్రతి మాట వెనుక ఉన్న భావం అర్థమైందని... ఏపీకి సంబంధించి ప్రజలు, ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే విశ్వాసం చూపిస్తున్నారో, ఆ విశ్వాసానికి ఎక్కడా భంగం కలగకుండా మీ లక్ష్యాలన్నింటినీ సాకారం చేసేందుకు కృషి చేస్తానని మోదీ స్పష్టం చేశారు.

“ఇవాళ ఆంధ్ర ప్రజల స్వాగతం, ఆశీర్వాదాలు చూశాను. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాను. ఏపీ అభివృద్ధితో దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో

(మిగతా 2వ పేజీలో)



# కార్యకర్తలను పట్టించుకోండి!

**మంత్రుల పనితీరుపై ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్యేల తీరుపై కార్యకర్తలు హ్యాపీగా లేరు**

**అందరూ పనితీరును మెరుగుపరచుకోవాలి.. సంక్షేమ కార్యక్రమాల అమలు బాగుంది**

**ప్రచారం ప్రజల్లోకి వెళ్లేలా పీసీసీ చూడాలి.. పీఏసీ భేటీలో కేసీ వేణుగోపాల్ నిర్దేశం**

**నెలలో కమిటీల నిర్మాణం.. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి పీఏసీ నిర్ణయం**

హైదరాబాద్, జనవరి 8 : “అధికారం వచ్చి ఏడాది గడిచింది. మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఇకనైనా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలకు న్యాయం చేయండి.. వారిని కాపాడుకోండి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసి వారికి అవకాశం కల్పించండి” అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్.. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో కాంగ్రెస్ నేతలకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని, వారి పనితీరుకు సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద ఉందని అన్నారు. మంత్రుల పనితీరు పట్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల పనితీరు పట్ల పార్టీ కార్యకర్తలూ సంతోషంగా లేరని

(మిగతా 2వ పేజీలో)

## విచారణ గదిలోకి న్యాయవాదిని అనుమతించం!

**థర్డ్ డిగ్రీ వాడతారని కేటీఆర్ భయపడుతున్నారేమో..**

**కనుచూపు మేరలో న్యాయవాదిని కూర్చోనివ్వండి: హైకోర్టు**



## నెలాఖరులోగా పదోన్నతులు, బదిలీలు

**నీటి పారుదల శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా**

**కలకాలం గుర్తుండే ప్రాజెక్టులు కట్టాలి: ఇంజనీర్లతో మంత్రి ఉత్తమ్**





# రేవంత్ ఒక లొట్టపీసు సీఎం

**అమరుల త్యాగాలతో పోలిస్తే నాది పెద్ద ఇబ్బంది కాదు**

**కేసీఆర్ తయారు చేసిన సైనికుడిని.. అక్రమ కేసు లెక్కేం కాదు**

**తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కేటీఆర్**

హైదరాబాద్: ఫార్ములా–ఈ రేస్ అంశంలో తనపై పెట్టిన కేసు లొట్టపీసు (డొల్ల) అని, రేవంత్‌రెడ్డి ఒక లొట్టపీసు ముఖ్యమంత్రి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన కేసీఆర్ తయారుచేసిన సైనికుడిని అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రక్తం పంచుకొని పుట్టిన తాను రేవంత్ సర్కారు పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావ సమయం నాటి పరిస్థితులు, తెలంగాణ ఉద్యమకారులు పడిన ఇబ్బందులు, అమరుల త్యాగాలతో పోలిస్తే తాను పడుతున్నది పెద్ద ఇబ్బందేమీ కాదన్నారు. తెలంగాణభవన్‌లో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ

(మిగతా 2వ పేజీలో)

# తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తోపులాట.. ఆరుగురు మృతి

**తిరుమలలో ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు**

**రేపటి నుంచి టోకెన్ల జారీ**

**తిరుపతిలోని టోకెన్ జారీ కేంద్రాల వద్దకు పోటెత్తిన భక్తులు**

**తిరుపతిలోని మూడు కేంద్రాల వద్ద భారీ తోపులాట**

**మృతుల్లో ఐదుగురు మహిళలు**



# విచారణ గదిలోకి న్యాయవాదిని అనుమతించం!

### థర్డ్ డిగ్రీ వాడతారని కేటీఆర్ భయపడుతున్నారేమో..

### కనుచూపు మేరలో న్యాయవాదిని కూర్చోనివ్వండి: హైకోర్టు



హైదరాబాద్, జనవరి 8 : ఫార్ములా-ఈ కారు రేసు కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఏసీబీ అధికారులు తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారని భయపడుతున్నారేమోనని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఏదేమైనా కేటీఆర్‌కు కనుచూపు మేరలో న్యాయవాది ఉండేలా అనుమతించాలని ఏసీబీకి ఆదేశాలు జారీ చేసింది. అయితే విచారణ జరిగే గదిలోకి ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని.. విచారణ గదిలో మాటలు వినడానికి కూడా అనుమతి లేదని తెలిపింది. ఈ నెల 9న విచారణకు రావాలని ఏసీబీ అధికారులు నోటీసులు ఇచ్చారని, విచారణకు న్యాయవాదిని అనుమతించడం లేదని.. న్యాయవాదిని తీసుకెళ్లేందుకు అనుమతిచ్చేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేటీఆర్ బుధవారం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం అనుమతించింది. భోజనం తర్వాత పిటిషనర్ తరపున న్యాయవాదులు ఎ.ప్రభాకర్‌రావు, టీవీ రమణారావు వాదనలు వినిపిస్తూ.. విచారణకు లాయర్‌ను తీసుకెళ్లడం పిటిషనర్ హక్కు అని చెప్పారు. ఈ మేరకు పలు సుప్రీంకోర్టు తీర్పులతోపాటు ఇదే హైకోర్టు ?'వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డి' కేసులో ఇచ్చిన తీర్పు ఉందని పేర్కొన్నారు. అలాగే ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఏసీబీ తరపున ఏఏజీ తేరా రజినీకాంత్‌రెడ్డి వాదిస్తూ.. విచారణ గదిలోకి న్యాయవాదిని అనుమతించాలని ఎక్కడా లేదని తెలిపారు. ఏసీబీ కార్యాలయంలో పిటిషనర్ కేటీఆర్‌కు కనిపించేలా న్యాయవాదిని అనుమతిస్తామన్నారు. అనంతరం ఏసీబీ కార్యాలయంలో గదుల మ్యాప్‌ను కోర్టుకు సమర్పించారు. న్యాయవాది లైబ్రరీలో కూర్చొని విచారణ గదిలో ఉన్న కేటీఆర్‌ను అద్దంలోంచి చూడవచ్చని చెప్పారు. దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిన పిటిషనర్ న్యాయవాదులు లాయర్‌ను అనుమతించడంతోపాటు ఆడియో, వీడియో రికార్డుకూ ఆదేశించాలని కోరారు. జోక్యం చేసుకున్న ధర్మాసనం.. 'వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డి' కేసులో ఉన్న ఆరోపణలు వేరని పేర్కొంది. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు అధికారి అయిన సీబీఐ ఎస్పీ స్టేట్‌మెంట్ తప్పుగా రికార్డు చేస్తున్నారన్న ఆరోపణ ఉండడంతోనే న్యాయవాదిని అనుమతించడంతోపాటు ఆడియో, వీడియో రికార్డు చేయాలని తీర్పు ఇచ్చామని తెలిపింది. ప్రస్తుత కేసులో ఏదో ఒక్కదానికే అనుమతిస్తామంది. కేటీఆర్‌తో వెళ్లడానికి ముగ్గురు లాయర్ల పేర్లు సూచించాలని పేర్కొంది. సోమ భరత్‌కుమార్, జె.రామచంద్రరావు, ఎ.ప్రభాకర్‌రావు పేర్లను చెప్పగా.. రామచంద్రరావు పేరును ఖరారు చేశారు. బీఆర్ఎస్ హయాంలో అదనపు అడ్వొకేట్ జనరల్‌గా పనిచేసిన సీనియర్ న్యాయవాది జె.రామచంద్రరావును కేటీఆర్‌తోపాటు అనుమతించాలని హైకోర్టు పేర్కొంది. మనిషి కనపడేలా, మాటలు వినిపించనంత దూరంలో లాయర్ కూర్చోవాలని స్పష్టంచేసింది.

# నెలాఖరులోగా పదోన్నతులు, బదిలీలు

### నీటి పారుదల శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

### కలకాలం గుర్తుండే ప్రాజెక్టులు కట్టాలి ఇంజనీర్లతో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ , జనవరి 8 : బీఆర్ఎస్ పాలనలో నీటిపారుదల శాఖ గాడి తప్పిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఏడాదిగా దాన్ని సరి చేసే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నెలాఖరులోగా అన్ని స్థాయిల్లో పదోన్నతులు కల్పించి, బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పోస్టింగ్ ఇచ్చిన చోటే విధులు నిర్వర్తించాలని, పోస్టింగ్‌ల కోసం మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరగరాదని ఇంజనీర్లకు సూచించారు. కలకాలం గుర్తుండే ప్రాజెక్టులను కట్టేందుకు కృషి చేయాలని ఉద్బోధించారు. జలసౌధలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంజనీర్ల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి... ఉపశమనం కల్పించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులున్నా తనను సంప్రదించాలని, 24 గంటలూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం అనాలోచితంగా స్వల్పకాలిక వ్యవధిలో తీర్చేలా అధిక వడ్డీతో ప్రాజెక్టులకు రుణాలు తెచ్చిందని గుర్తు చేశారు. స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చుకుని, రుణ చెల్లింపు భారం తగ్గించుకుంటున్నామని తెలిపారు. కాగా, నాలుగేళ్లుగా టీఏ బిల్లులు విడుదల కావడం లేదని, తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కోరారు.

**ఆ ఇంజనీర్లకు జీతాలు ఇప్పించండి**

పోస్టింగ్ వచ్చినప్పటి నుంచి తమకు జీతాలు రావడం లేదని, తమ సమస్యను పరిష్కరించాలని 130 మంది ఏఈఈలు బుధవారం మంత్రి ఉత్తమ్‌ను కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి.. సీఎస్ శాంతికుమారికి ఫోన్ చేసి, ఆ 130 మంది ఇంజనీర్ల వేతనాలకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరారు. కాగా, రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా పోస్టింగ్‌లు పొందారన్న ఆరోపణల నేపథ్యంలో వీరికి జీతాలను నిలిపివేశారు.



# బ్యాంకులదే పూర్తి బాధ్యత

### మోసపూరిత లావాదేవీలకు పరిహారం ఇవ్వాలి.. సుప్రీంకోర్టు కీలక తీర్పు

### నేరం జరిగిన మూడు రోజుల్లోగా ఫిర్యాదు చేస్తేనే ఈ ఊరట

### ఎస్‌బీఐ రూ.94 వేలు చెల్లించాలి.. గువాహటి బాధితుడి కేసులో సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జనవరి 7: కస్టమర్ కేర్ మోసాలు.. మాల్‌వేర్‌తో ఖాతాలను ఖాళీ చేసే సైబర్ నేరాల విషయంలో బాధితులకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. అనుమతి లేని/మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీల కారణంగా తమ ప్రమేయం లేకుండానే ఖాతాలోని డబ్బు పోగొట్టుకున్న బాధితులు మూడ్రోజుల్లో ఫిర్యాదు చేస్తే.. బ్యాంకులు పరిహారం ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పింది. అయితే.. భారతీయ రిజర్వ్ బ్యాంకు(ఆర్‌బీఐ) 2017 జూలై 6న ఇచ్చిన సర్క్యులర్‌లో పేర్కొన్నట్లుగా బాధితులు మూడ్రోజుల్లో ఫిర్యాదు చేస్తే.. థర్డ్‌పార్టీ యాప్, వ్యక్తుల ద్వారా జరిగే మోసాల విషయంలోనూ బాధితులకు ఊరట కలిగించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని స్పష్టం చేసింది. గువాహటికి చెందిన పల్లభ్ భౌమిక్ అనే బాధితుడి విషయంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్‌ల ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. బాధితుడు 2021లో ప్రపంచ దిగ్గజ గార్మెంట్స్ సంస్థ లూయిఫిలిప్ నుంచి రూ.4 వేలు వెచ్చించి, ఓ బ్లేజర్ కొనుగోలు చేశారు. ఆ తర్వాత.. దాన్ని వాపస్ చేస్తానంటూ లూయిఫిలిప్ వెబ్‌సైట్‌లో కస్టమర్ కేర్‌కు సమాచారం ఇచ్చారు. తనకు రూ.4 వేలను వెనక్కి ఇవ్వాలని కోరారు. అయితే.. 2021లో లూయిఫిలిప్ వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురై.. ఆ సైట్ నియంత్ర హ్యాకర్ల చేతికి వెళ్లిపోయింది. వెబ్‌సైట్‌లో కస్టమర్‌కేర్‌ను సంప్రదించినట్లు బాధితుడు భావించినా.. దీన్ని సైబర్ నేరగాళ్లు అవకాశంగా మలచుకుని, లూయిఫిలిప్ మేనేజర్ పేరుతో ఫోన్ చేశారు. "తప్పకుండా మీ సొమ్మును తిరిగి ఇస్తాం. అయితే.. మీరు మేము పంపే లింకు ద్వారా యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి" అని సూచించారు. బాధితుడు ఆ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయగానే.. అతని ఎస్‌బీఐ ఖాతాలో ఉన్న రూ.94,204.80 గూగుల్‌పే ద్వారా సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ అయ్యింది. తన ఖాతా ఖాళీ అవ్వడంతో బాధితుడు ఎస్‌బీఐ కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి, జరిగిన మోసంపై ఫిర్యాదు చేశారు. అయితే గూగుల్‌పే ద్వారా లావాదేవీలు జరిగినందున తాము బాధ్యులం కాదని కస్టమర్‌కేర్ సిబ్బంది సమాధానమిచ్చారు. దాంతో బాధితుడు గువాహటి పోలీసులు, అసోం సీఐడీ సైబర్ క్రైమ్ సెల్, జాతీయ సైబర్ నేరాల నమోదు పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించినా.. న్యాయం జరగకపోవడంతో గువాహటి హైకోర్టును ఆశ్రయించారు. ఈలోగా నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నేరం జరిగిన 24 గంటల్లోనే బాధితుడు ఫిర్యాదు చేశారని, ఎస్‌బీఐదే లోపమని హైకోర్టు సింగిల్ బెంచ్ స్పష్టం చేసింది. అతను కోల్పోయిన రూ.94,204.80ని తిరిగి ఇచ్చేయాలని తీర్పునిచ్చింది. ఆ తీర్పుపై ఎస్‌బీఐ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. బాధితుడు గూగుల్‌పే ద్వారా డబ్బును బదిలీ చేశాడని, అతనికి ఓటీపీ కూడా వచ్చిందని బ్యాంకు తరఫు న్యాయవాదులు వాదనలను వినిపించారు. అయితే.. బాధితుడి పక్షానే న్యాయం ఉండడంతో.. ఎస్‌బీఐ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. తాజాగా ఈ కేసును విచారించిన జస్టిస్ జేబీ పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం ఎస్‌బీఐనే తప్పుబట్టింది. "ఎస్‌బీఐ వద్ద అధునాతన సాంకేతికత ఉంటుంది. అనుమతి లేని/మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీలను గుర్తించి, నియంత్రించే అవకాశాలుంటాయి. బాధితుడి ప్రమేయం లేకుండానే ఆయన ఖాతాలోని సొమ్ము బదిలీ అయ్యింది. కాబట్టి.. ఎస్‌బీఐ అతనికి పరిహారంగా మొత్తం సొమ్మును తిరిగి ఇవ్వాల్సిందే" అని తీర్పునిచ్చింది. అదే సమయంలో బ్యాంకు ఖాతాదారులు కూడా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఓటీపీని ఇతరులకు చెప్పినా.. నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. ఖాతాదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది.



# బడ్జెట్ కసరత్తు షురూ

### గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమంపై భట్టి, సీతక్క సమీక్ష

హైదరాబాద్, జనవరి 8 : రాష్ట్ర బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభమైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే ఆర్థిక శాఖ అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను స్వీకరించింది. శాఖలు, పథకాల వారీగా రాబడులు, వ్యయాల అంచనాలను, ఉద్యోగుల జీతభత్యాల వివరాలను అన్ని శాఖలు పంపించాయి. ఈ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రీ బడ్జెట్ సమావేశాలను ప్రారంభించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల ప్రతిపాదనలపై సచివాలయంలో బుధవారం ఆయన ఆ శాఖల మంత్రి సీతక్కతో కలిసి సమీక్షించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలోని కోట్లాది మంది జీవితాలతో ముడిపడి ఉన్నాయని, ఈ శాఖల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలని భట్టి విక్రమార్క, సీతక్క ఆకాంక్షించారు. జువైనల్ హోమ్స్‌లో ఉండే పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయని, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి వారికి స్పోర్ట్స్ కిట్స్‌ను అందిస్తామని తెలిపారు. ఈ కిట్స్‌ను అందించాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డికి సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని మహిళా ప్రాంగణాలను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. దివ్యాంగులకు స్వల్పకాలిక శిక్షణ అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.



# తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తోపులాట.. ఆరుగురు మృతి

తిరుమలలో ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ దర్శనాల కోసం తిరుపతి, తిరుమలలో రేపటి నుంచి టోకెన్ల జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. అయితే, భక్తులు ముందుగానే టోకెన్ జారీ కేంద్రాల వద్దకు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో, తిరుపతిలోని శ్రీనివాసం, బైరాగిపట్టెడ, సత్యనారాయణపురం వద్ద ఉన్న టోకెన్ జారీ కేంద్రాల వద్ద భక్తుల మధ్య భారీగా తోపులాట చోటుచేసుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు సొమ్మసిల్లి పడిపోవడంతో వారిని తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. వారిలో చికిత్స పొందుతూ ఆరుగురు మృతి చెందారు. వారిలో ఐదుగురు మహిళలు ఉన్నట్టు గుర్తించారు. ఈ ఘటనపై స్పందించిన అధికారులు ఘటన స్థలాలకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్దకు అదనపు పోలీసు బలగాలను తరలించారు.

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది: విశాఖ సభలో ప్రధాని మోదీ

వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుంది. ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధింత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.

# కార్యకర్తలను పట్టించుకోండి!

తెలిపారు. దీనిని సరిదిద్దుకోవాలని సూచించారు. గాంధీభవన్‌లో వారానికోసారి నిర్వహిస్తున్న 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమాన్ని జిల్లాల్లోనూ నెలకోసారి నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, కార్యకర్తలకు దగ్గర కావాలన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, పీఏసీ సభ్యులు వివరించగా.. వాటి అమలుతీరుపై వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంలేదని, పార్టీ సోషల్ మీడియా వింగ్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దీనిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణను అమలు చేయాల్సిందిగా పీసీసీకి సూచించారు. ఇక 2025 సంవత్సరాన్ని పార్టీ సంస్థాగత నిర్మాణ సంవత్సరంగా తీసుకోవాలని వేణుగోపాల్ అన్నారు. బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన సూచన మేరకు నెల రోజుల్లో ఈ కమిటీలను వేయాలని, త్వరితగతిన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని పీఏసీ నిర్ణయించింది. ప్రతి నెలా పీఏసీ సమావేశం నిర్వహించాలన్న నిర్ణయమూ జరిగింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, లేదంటే ఆ ఎన్నికలపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పీఏసీ సమావేశంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఏడాదిపాటు సంవిధాన్ బచావ్ కార్యక్రమాలు తీసుకోవాలని ఇటీవల సీడబ్ల్యూసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్.. పీఏసీలో వివరించారు. దీనికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అయితే ఈ నెల 26 నుంచి 28 మధ్యలో హైదరాబాద్‌లో సంవిధాన్ బచావ్ ర్యాలీని నిర్వహిస్తామని, దానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ సమయం ఇవ్వాలని పీఏసీ సభ్యులు కోరారు. దీనిపై వారిని సంప్రదిస్తానని వేణుగోపాల్ చెప్పారు.

# రేవంత్ ఒక లొట్టపీసు సీఎం

2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'నాపై పెట్టిన కేసును రేవంత్ తీర్చుకుంటున్న ప్రతీకారమని ప్రజలు అనుకుంటున్నారు. తమ భూముల కోసం లగచర్ల గిరిజనులు 40 రోజులపాటు జైలులో గడిపిన దానితో పోలిస్తే నేను పడుతున్నది పెద్ద ఇబ్బందేమీ కాదు. అక్రమ కేసులపై చట్ట ప్రకారం పోరాడుతా. కేసుల గురించి ఆలోచించకుండా రైతులు, మహిళలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ మోసగిస్తున్న తీరును ప్రజల్లో ఎండగట్టాలి. కొత్త సంవత్సరంలో తెలంగాణ కోసం కలిసి నడుస్తూ ప్రభుత్వంపై పోరాటం చేద్దాం. ఏడాది కాలంలో పార్టీకి కొత్త కమిటీలు, సభ్యత్వ నమోదు, పార్టీ అధ్యక్షుడి ఎన్నిక వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయి'అని కేటీఆర్ వెల్లడించారు.

**కేటీఆర్‌కు ఆపద వస్తే అండగా నిలుస్తాం: మాజీమంత్రి హరీశ్‌రావు**

ప్రశ్నించే గొంతుక కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ప్రజల్లో రోజురోజుకూ రేవంత్ ప్రభుత్వ ప్రతిష్ట దిగజారుతుండటంతో అక్రమ కేసులతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారన్నారు. ఆపద సమయంలో కార్యకర్తలు, నాయకులకు అండగా నిలిచిన తరహాలో కేటీఆర్‌కు ఆపద వస్తే పార్టీ మొత్తం అండగా నిలుస్తుందని చెప్పారు. రేవంత్ ఏడాది పాలన కోతలు, ఎగవేతలు, కేసులు అన్నట్టుగా తయారైందన్నారు. రేవంత్ ప్రభుత్వం హామీలు ఎగవేస్తున్న తీరును ప్రశ్నించిన తనపై మానకొండూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారన్నారు. లగచర్ల, అల్లు అర్జున్, టీఎస్ నుంచి టీజీగా మార్పు, తెలంగాణ రాజముద్ర మార్పు వంటి దృష్టి మళ్లింపు కార్యక్రమాలు మినహా ప్రభుత్వం ఏడాదిలో చేసిందేమీ లేదని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలుకు డబ్బు లు లేవని చెబుతున్న సీఎం రేవంత్ తన కుటుంబ సభ్యుల భూముల కోసం కల్వకుర్తి వరకు ఆరు లేన్ల రహదారిని వేసుకుంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో స్వర్ణయుగం రాగా, కాంగ్రెస్ పాలనలో కారుచీకట్లు కమ్ముకున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎస్.మధుసూదనాచారి విమర్శించారు. మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ ప్రసంగించారు.





## గుండ్లపాడు లో 65 లీటర్ల నాటు సారాయి, 1400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

### తెలియజేసిన మాచర్ల ప్రొహిబిషన్ ,ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 8.

ది 08.01.2025 తేదీ అనగా బుధవారం నరసరావుపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో నుండి రాబడిన సమాచారం మేరకు జరిపిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ దాడులలో భాగంగా 65 లీటర్ల నాటు సారాయి మరియు 1400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసంసం చేయటం జరిగిందని మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియ చేయటం జరిగినది. ఆదేవిదంగా మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి, ఇతర రాష్ట్ర లకు సంభందించిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్ముచున్న వారిపై దాడులు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. అలాగే మీకు ఏమయినా నాటు సారాయి మరియు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కు సంభందించిన సమాచారం ఉంటే మాకు చేయగలరని మరియు ప్రజలు నుండి ఎవరైనా మాకు సహకరించి సమాచారం తెలియపరిచిన యెడల వారి పేర్లు, వివరాలను గోప్యంగా ఉంచుతామని మాచర్ల ప్రొహిబిషన్ ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్ తెలియపరిచినారు.



## మాచర్ల పట్టణంలోని స్థానిక కిడ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన కెసిపి జనరల్ మేనేజర్ దంపతులు.

జన సముద్రం న్యూస్ మాచర్ల, జనవరి 8. ది 08/01/2025 బుధవారం రోజు మాచర్ల పట్టణంలోని కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. నేటి ఆధునిక తరంలో పండుగల యొక్క వైశిష్ట్యం, తెలుగు పండుగల పట్ల విద్యార్థులలో అవగాహన కలిగించటం అనే ప్రధాన ఉద్దేశ్యంతో, తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతి మూడురోజుల పండుగ విశేషాలను తెలియజేస్తూ భోగమంటలు, కోడిపందాలు, పొంగళ్ళు, బొమ్మల కొలుపు, ముగ్గుల పోటీలు, వివిధ రామాయణ ఇతిహాస వేషధారణల తో కార్యక్రమం ఆద్యంతం ఎంతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. బొమ్మలకొలువు, ముగ్గుల పోటీలు విద్యార్థులను బాగా అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కె.సి.పి. జనరల్ మేనేజర్. వెంకట రమణ, వారి సతీమణి సుశీల ముఖ్య అతిథులుగా విచ్చేసి తిలకించారు. ఈ కార్యక్రమంలో KC.P. HR. డిపార్టమెంట్ శ్రీనివాస్, సమస్థితి మహిళా మండలి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు J.V.N.R.K శాస్త్రి, విజయశేఖర్, మరియు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి.

జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 8. 37వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలు, డిసెంబర్ 20 నుంచి 24 తేదీల్లో జమ్మూకాశ్మీర్లో జరిగాయి. ఈ యొక్క పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీంకు మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి, అందుగుల అగస్త్య ఎంపికై ఆంధ్ర ప్రదేశ్ జట్టు జాతీయ స్థాయిలో రాణించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సందర్భంగా అద్భుతంగా ప్రతిభ కనపరచి, జట్టు విజయంలో ప్రధాన పాత్ర వహించిన విద్యార్థి అగస్త్యను, ప్రిన్సిపల్ సిస్టర్ మరియా సుజాత పాఠశాల ఆవరణలో ప్రత్యేక అభినందన సభను ఏర్పాటు చేసి, అభినందించారు.. విద్యార్థులు చదువుతోపాటు, ఆటల్లోనూ బాగా రాణించి దేశానికి, రాష్ట్రానికి, తల్లిదండ్రులకు, మరియు పాఠశాలకు మంచి పేరు తేవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు కుమార్ ప్రతాప్, మరియు ఉపాధ్యాయులు సంతోష్, వెంకట్, రత్న ప్రకాష్, వినేష్, కొండలు, ప్రసాద్, మెర్సీ, సబిత మరియు ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హోరెత్తిన చిర్రి పుట్టిన రోజు వేడుక

**అభిమానులతో కిక్కిరిసిన సభా ప్రాంగణం.**

**పాల్గొన్న అతిరధ మహారధులు.**

**సిబిఆర్ టోర్నీ లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధిజీలుగుమిల్లి: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివాసం వద్ద ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుక ఘనంగా జరిగింది.నియోజకవర్గం లో 7మండలాల నుండి కూటమి నాయకుల రాకతో సభా ప్రాంగణం కిక్కిరిసింది.మొదటగా వేద పండితుల వ్యాద వచనాలలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గా ఏజన్సీ టైగర్ కరాటం రాంబాబు,ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్,ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ పాల్గొన్నారు.అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చిర్రి చారిటబుల్ ట్రస్ట్ నీ ప్రారంభించారు.అలాగే జిల్లా కార్యదర్శి,ప్రధాన కార్యదర్శులు కరాటం సాయి, గద్దమనగు రవికుమార్ ఆధ్వర్యంలో సిబిఆర్ న్యూస్ చానెల్ ను ఆవిష్కరించారు.సిబిఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నీ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసారు.ఈ



కార్యక్రమం లో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము,బుట్టాయగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు. పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని,కొయ్యలగూడెం తోట రవి, టి.నరసాపురం అడపా నాగరాజు,కుక్కునూరు మండల అధ్యక్షులు యుగంధర్,వేలేరుపాడు మండల అధ్యక్షులు ఆదినారాయణ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు,వీరమహిళలు పాల్గొని జయ ప్రదం చేసారు. పి.ఆర్.ఓ టూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బర్రింకలపాడు, జీలుగుమిల్లి మండలం..

## ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10న సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల సాధనకై జరిగే ధర్నాని జయప్రదం చేయండి

**పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇవ్వాలి.. సిపిఐ డిమాండ్**

**ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు ఆర్థిక సాయం చేయాలి**




జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, జనవరి 8.

పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం



విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ఈనెల (జనవరి) 10వ తేదీన ఎమ్మార్వో కార్యాలయం వద్ద పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జరిగే ధర్నాలో స్థలాలు లేనటువంటి వారందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడినటువంటి ఎన్డీఏ ప్రభుత్వం పేదలకి రెండు సెంట్లు, మూడు సెంట్లు స్థలాలు ఇస్తామని వాగ్దానాలు చేయడం జరిగిందని ఆ వాగ్దానాల్ని అమలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా జరుగును. అదేవిధంగా ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు ప్రభుత్వం ఆర్థికసహాయం చేయాలని ఆయన అన్నారు. నరసరావుపేట రూరల్, రొంపిచర్ల, నకరికల్లు మండలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి రోడ్డు అంజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. నాగేశ్వరావు, రాజు సాయి పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ స్కల్లింగ్, రోయింగ్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం ఎన్నిక

08-01-2025: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడజివిజయవాడ, జనవరి 8 : ఆంధ్రప్రదేశ్ స్కల్లింగ్, రోయింగ్ అసోసియేషన్ (ఎస్. ఆర్. ఏ .ఏ. పి) వార్షిక జనరల్ బాడీ సమావేశం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఫ్ఐ) జనరల్ సెక్రటరీ పి. శ్రీరామ్, సయ్యద్ అజీజ్ (ఎన్టీఆర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్), సీనియర్ సుప్రీం కోర్ట్ న్యాయవాది రమేష్ దొడ్డపనేని 2025-2029 నూతన ఎగ్జిక్యూటివ్ టీమ్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, కాకినాడ, కడప, ప్రకాశం, అనంతపురం, బాపట్ల జిల్లాల సంఘాలకు చెందిన ఓటింగ్ సభ్యులు కోరం ఏర్పరచి ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా : డాక్టర్ తరుణ్ కాకాని (ఏపీ స్టేట్ ఇండోర్ రోయింగ్ మాస్టర్స్ గోల్డ్ మెడలిస్ట్), ఉపాధ్యక్షులుగా : భాస్కర్ రెడ్డి (సహా కోచ్), పవిత్ర కొండ్రెడ్డి, సెక్రటరీగా : ఎన్. పవన్ కుమార్ జాయింట్ సెక్రటరీలుగా రాంబ ప్రసాద్, శ్రీనివాస్ పాడి, కోశాధికారిగా: లావణ్య పామర్తి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా: కృష్ణమూర్తి (కోచ్), జి. కిషోర్ (ఎస్. ఏ. ఏ. పి), రాఘవేంద్ర (ఫిజికల్ ట్రైనర్), పీసీ మస్తాన్ (రోవర్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్ఐ సెక్రటరీ పి.శ్రీరామ్ కొత్తగా ఎన్నికైన బృందానికి అభినందనలు తెలియజేసి, సమావేశాన్ని ఆర్ఎఫ్ఐ, ఎన్.ఎస్.డీ.సీ నిబంధనల ప్రకారం నిర్వహించినందుకు ప్రశంసించారు. ఎన్టీఆర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ కొత్త బృందం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో రోయింగ్ క్రీడను




అభివృద్ధి చేయడానికి తన మద్దతు ప్రకటించారు. డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, రోయింగ్ క్రీడ అభివృద్ధి కోసం (ఎస్ .ఆర్. ఏ . ఏ .పి), ఆర్ఎఫ్ఐ, ఖేలో ఇండియా సహకారంతో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లను కృష్ణా నది వద్ద నిర్వహించాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. ఈ సమావేశానికి హాజరైన మీడియా, అధికారులు, పరిశీలకులందరికీ డాక్టర్ తరుణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## న్యూటెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కరస్పాండెంట్ జున్న శ్రీనివాసరెడ్డి.**

జనసముద్రం న్యూస్ మాచర్ల, జనవరి 08.

నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాచర్ల మండలం ౖ అలుగురాజుపల్లిలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ముగ్గుల - పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ జున్న శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా మండల పరిధిలోని పలువురు మహిళలు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో మాచర్లకు చెందిన విజయలక్ష్మి ప్రథమ బహుమతిని గెలుపొందగా, గురజాలకు చెందిన ఉమా ద్వితీయ బహుమతిని, తృతీయ్ బహుమతిని మాచర్లకు చెందిన విజయలక్ష్మి కైవసం చేసుకున్నారు. అలాగే కన్సోలేషన్ బహుమతులను . గన్నవరం గ్రామానికి చెందిన అంజలి, శిరీష, మాచర్ల కు చెందిన నవ్య, సురేఖలు కైవసం చేసుకున్నారు. - విజేతలకు బహుమతులను కరస్పాండెంట్ జున్న శ్రీనివాసరెడ్డి, ఎక్సైస్ సీఐ వెంకటరమణ బహుక ˇరించారు. 1 తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక రంగవల్లులని కరస్పాండెంట్




శ్రీనివాసరెడ్డి తెలిపారు. ౖ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు పలువురు పాల్గొన్నారు.





## అంగన్వాడీ స్కూల్ లో సరుకుల పంపిణీ చెక్ చేసిన దొడ్డా చందు

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 8.

08-01-2025 తేదీన అనగా బుధవారం కూటమి ప్రభుత్వం, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత మొదటిసారి మాచర్ల టౌన్ లో 24,25 వ వార్డు లలో ఇంచార్జ్ దొడ్డా చందు అంగన్వాడీ స్కూల్ లో సరుకుల పంపిణి ఎలా జరుగుతుందో చెక్ చేసి, గర్భిణీలకు పాలు, గుడ్లు ఇతర సరుకులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బాషా, అంగన్వాడీ టీచర్ రాధా రాణి, కుమారి, జనసేన లక్ష్మణ్, అమరలింగం, దాసరి శిరీష తదితరులు పాల్గొన్నారు.



## జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టిన కూటమి నేతలు.

జనసముద్రం న్యూస్ విజయపురిసౌత్, జనవరి 8. నాగార్జునసాగర్,విజయపురిసౌత్ లో జంగిల్ క్లియరెన్స్ పనులను బుధవారం చేపట్టారు.అధికారులు,కూటమి నేతలు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త భూసా రామాంజనేయులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధులతో విజయపురిసౌత్ లో రహదారుల వెంట జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు తెలిపారు.గ్రామ స్వరాజ్యమే పవన్ కళ్యాణ్ ధ్యేయమన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీ ఈ మురళీధర్,విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,జే ఈ లు హిమబిందు,వెంకట సుబ్బయ్య,జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామిశెట్టి సైదారావు,జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు,స్థానిక జనసేన అధ్యక్షుడు రాహుల్,ఆడెపు కోటయ్య, సత్తిబాబు,నక్షత్ర ప్రసాద్, చరణ్, గంటా ధనుంజయ రావు,కట్టారాజు,ఊరే మార్క్,రామచంద్,రమేష్ నాయుడు,రాజేష్ పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ లేని వారు కూడా విలేఖరులే”.

## జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ ప్రామాణికం కాదు

**కేంద్ర ప్రభుత్వం గుర్తించిన,RNI సర్టిఫికెట్ కలిగిన, పత్రికల్లో పనిచేసే వారు విలేఖరి లే**

మరి RNI సర్టిఫికెట్ దానికి ఎటువంటి విలువ లేదా? వారు సంపాద కులు కాదా? అక్రెడిటిటేషన్ కన్నా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన %=.చీ.×%.కె విలువ ఎక్కువ. అక్రెడిటిటేషన్ బస్సులో ప్రయాణించడానికి, రైలు లో ప్రయాణించడానికి మాత్రమే ఉపయోగపడుతుంది....ఎడిటర్ ఇచ్చే పాస్ కి విలువ ఎక్కువ. అక్రెడిటిటేషన్ బ్రహ్మ పదార్థమైనట్లు అక్రెడిటిటేషన్ ఉంటేనే వారు జర్నలిస్టులు అనే సంప్రదాయం ఏదైతో ఉందో అది మనిషి యొక్క ప్రాథమిక విధులనుభంగం కలిగించడమే...ఈ రోజు అక్రెడిటిటేషన్ ఉంటేనే నిజమైన రిపోర్టర్ లేకపోతే నకిలీ రిపోర్టర్ అని పోలీసులను, ప్రజలను ప్రక్క తోవ పట్టించి... అక్రెడిటిటేషన్లు లేని తోటి రిపోర్టర్స్ ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారట. ..వీరికి నాకో ప్రశ్న..?దయచేసి ఎవ్వరు తప్పుగా అనుకోకండి ఇది తోటి రిపోర్టర్స్ చేసే వ్యాఖ్యలకు స్పందించి అడుగుతున్నాము..కొంచం రాగద్వేషాలు లేకుండా అన్ని చోట్లా ఒకరినొకరు మనమే కలుపుకొని ఐకమత్యంగా నిలబడదాం..అక్రెడిటిటేషన్ ఉన్న విలేఖరులారా...అక్రెడిటిటేషన్ లేకపోతే రిపోర్టర్స్ కాదని ఎక్కడైనా... ఏమైనా రూల్ రాసి పెట్టి ఉందా...? ఉంటే కొంచెం చూపించండి?పేపర్... ఛానల్ లకు ఇన్ని అక్రెడిటిటేషన్లు ఇవ్వాలి అని లిమిట్ ఉంటుంది. మరి అక్రెడిటిటేషన్లు లేనివారందరు రిపోర్టర్స్ కారా...?పని చేసే సంస్థ గుర్తింపు కార్డ్... లెటర్ ఇవ్వనిది అక్రెడిటిటేషన్లు ఎలా వస్తాయి...నకిలీ రిపోర్టర్స్ అని నెత్తి, నోరు కొట్టుకుంటున్నారు. రిపోర్టర్లకి సంస్థ గుర్తింపు కార్డ్ ఉండగా నకిలీ అని ఎలా అంటారు...?ఫ్రెండ్స్ నకిలీ జర్నలిస్ట్ అంటే ఆ సంస్థలో పని చేయకుండా ఆ సంస్థ పేరు చెప్పుకొని తిరిగే వాళ్ళు నకిలీ జర్నలిస్టులు అది గుర్తుంచుకోండి...అక్రెడిటిటేషన్ రాకపోయినా ఆ సంస్థ ఐడి కార్డు ఉంటే చాలు అక్రెడిటిటేషన్ కొలమానం కాదు...అక్రెడిటిటేషన్ లేనివారు పెట్టింది వార్త కావడం లేదా...?మావి పత్రికలు, ఛానెల్స్ కానప్పుడు గవర్నమెంట్ ఎందుకు రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు...?వారికి లేని బాధ మీకెందుకు...?అసలు అక్రెడిటిటేషన్ అంటే ఏమిటో... సంస్థ గుర్తింపు కార్డ్ అంటే ఏమిటో ముందు తెలుసుకోండి..మీ దమ్ము అన్నది మీ వార్తలో చూపించండి.మీ దగ్గర ఉన్న ప్రాంతాల్లో ఎన్నో చట్టవ్యతిరేకమైన పనులు జరుగుతున్నాయి వాటిని భయటపెట్టండి.రాజకీయ నాయకులకు తొత్తులుగా ఉండకుండా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడండి..మీ ప్రతాపాలు తోటి రిపోర్టర్స్ పైన కాకుండా అవినీతి పైన చూపించండి. మనలో మనకు ఐక్యత లేకనే మనం అందరికి చులకన అయిపోతున్నాం...అయ్య మీరు ముఖ్యంగా ఈ విషయాలు తెలుసుకొండి.ఒక సంస్థ కొన్ని లక్షల పెట్టి ఛానల్ లేదా పత్రిక స్థాపించి,ప్రభుత్వం చేత పర్మిషన్స్ తీసుకొని, పూర్తి అవగాహనతో ఉన్న రిపోర్టర్స్ ని నియమించుకొని, సంస్థ ఐడి కార్డ్ మరియు లోగో ఇచ్చి న్యూస్ కొరకు వస్తే నకిలీ రిపోర్టర్స్ అని ఎలా చెప్పగలరు.?దయఉంచి గమనించండి.. ఒక ఛానల్ లో ఒక జిల్లాలో 100 మంది పనిచేస్తారు కానీ నిర్దేశిత ప్రకారం కొన్ని అక్రెడిటిటేషన్ కార్డులను మాత్రమే మంజూరు చేయపడుతుంది.. మిగిలిన రిపోర్టర్స్ అందరూ నకిలీ నా..?ఇంకొక విషయం ముఖ్యంగా చెప్పవల్సింది ఏంటి అంటే అక్రెడిటిటేషన్ ఎప్పటికీ జర్నలిస్టుకు ప్రామాణికం కాదు...అతను రాసే వార్తలే ప్రామాణికం..వార్త లో సత్తా ఉండాలి..ఇక మీ కలానికి పదును పెట్టండి... కత్తిలా మార్చండి.. చెత్త రాజకీయాలను వదిలివేసి, మరల విలేఖరి అనే పదానికి సమాజంలో గౌరవం కలిపిద్దాం ........లిమీలో ఒక జర్నలిస్ట్

## దైద బిలం శ్రీ అమరలింగేశ్వర స్వామి వారి ఆలయంలో చోరీ

### - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం




జన సముద్రం న్యూస్ గురజాల, జనవరి 8.పల్నాడు జిల్లా,గురజాల మండలం, దైద గ్రామ శివారులో కృష్ణానది ఒడ్డున దైద బిలమునందు వేంచేసిన శ్రీ అమరలింగేశ్వర స్వామి వారి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతి సోమవారం ఆలయము నందు దైవ దర్శనం చేసుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఎప్పటి లాగానే కార్యక్రమాలను అనంతరం తాళాలు వేసి వెళ్ళటం జరిగింది. ఈ క్రమంలో అది గమనించిన దొంగలు అర్ధరాత్రి వేళలో గృహలోకి ప్రవేశించి హుండి పగలగొట్టేందుకు ప్రయత్నించగా అది పగలకపోవడంతో చేతికి అందిన కాడికి మేర సుమారు 7వేల నుండి 9 వేల రూపాయల వరకు చోరీకి గురైనట్లు తెలిసింది. తెల్లవారుజామున స్వామివారికి నైవేద్యం పెట్టేందుకు ఆలయ అర్చకులు ప్రవేశించగా తాళాలు పగలగొట్టి గృహలో హుండీ చోరీ జరిగిందని గమనించారు. అనంతరం అర్చకులు ఆలయ ఈవో పూర్ణచంద్రరావుకు సమాచారం అందించారు. ఆలయ ఈవో పోలీసులకు సమాచారం అందించడంతో గురజాల సిఐ భాస్కరరావు, ఎస్సై వినోద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



## పేసా గ్రామ కమిటీలు ఎన్నికల్లో కోరం లేక నిలుపుదల

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది

జీలుగుమిల్లి జనవరి 8 ...పీసా గ్రామ కమిటీలు మండలంలో రెండో రోజు పది 10 గ్రామాల్లో నిర్వహించగా నాలుగు గ్రామాల్లో కోరం సభ్యులు లేక నిలుపుదల చేశామని ఎంపీడీవో కె. విజయలక్ష్మి, తెలిపారు జిల్లెల్లగూడెం, స్వర్ణ వారి గూడెం, పి.అంకంపాలెం, రాచన్నగూడెం, రెండు గ్రామాల్లో లంకాపల్లి బొత్తప్పగూడెం గ్రామాల్లో ఎన్నిక జరిగిందని పి రాజవరం తాటియాకులగూడెం రౌతు గూడెం ములగలంపల్లి గ్రామాల్లో పీసా కోరం సభ్యులు సభ్యులు లేకపోవడం వల్ల ఈ గ్రామాల్లో చేశామని అన్నారు లంకాలపల్లి పిసా కమిటీ వైస్ చైర్మన్ గా కనితి సంకురు కార్యదర్శిగా కోరం గణేష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన మణిమాల వారికి ఎన్నికల పత్రాన్ని అందించారు వారిని గ్రామస్తులు అభినందించారు



## 10వ వార్డు 95వ బూత్ గౌడ

## కాలనీలో జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కౌన్సిల్ మీటింగ్

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 8.మాచర్ల పట్టణంలోని పదో వార్డు 95 వ బూత్ గౌడ కాలనీలో గల మండల పరిషత్ పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో ఎస్ఎంసి చైర్మన్ చెన్నకేశవులు, ఎస్ఎంసి వైస్ చైర్మన్ జి.జ్యోతి, అడ్మిన్ అరుణ మేడం మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కందుల కొనుగోలుకి రిజిస్ట్రేషన్ చేయించుకోండి

దొనకొండ జనవరి 08 జన సముద్రం: మండలంలోని రైతు సోదరులు కందులు అమ్ముకోవడానికి రైతు సేవా కేంద్రం లో పేర్లు నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్ లక్ష్మి నారాయణ విజ్ఞప్తి చేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా ఈ రోజు వద్దిపాడు రైతుసేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో రైతులు రాబోయే కాలం లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాడానికి గతంలో ఈ పంట నమోదు చేసుకున్న రైతులు ఆధార్ కార్డు తీస్కొని వెళ్లి వ్యవసాయ సహాయకులని సంప్రదించాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్లో 2391 మంది రైతులు 5515 ఎకరాల్లో కంది పంటని సాగు చేశారని తెలిపారు.ఈ సంవత్సరం కురిసిన వర్షాల వలన కంది పంట బాగా ఆరోగ్యంగా పెరిగిందని, 3-5 క్వింటాల్ల దిగుబడి రావొచ్చని తెలిపారు. పేర్లు నమోదు చేసుకోక పోతే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి వీలు కాదని తెలిపారు. అనంతరం సంగాపురం, వెస్ట్ కంబం పాడు మరియు ఆరవెల్లి పాడు గ్రామాల్లో రబీ లో సాగు చేసిన కంది, పోగాకు పంటలని తనిఖీ చేశారు.ఈ కార్యక్రమం లో రెండు గ్రామాల రైతులు, పంచాయతీ సెక్రటరీ అచ్యుత రావు, గ్రామ రెవిన్యూ అధికారి హుస్సేన్,వ్యవసాయ విస్తరణ అధికారి జి.యోగేశ్వరా రావు,గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్, ధన్ రాజ్ పాల్గొన్నారు.




# బొడ్డును కోయబోయి బిడ్డ వేలును కట్ చేసిన డాక్టర్

**అమ్మ హాస్పిటల్ లో ఘటన**

**వైద్యుల నిర్లక్ష్యంపై బంధువులు ఆగ్రహం**

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 8.కాన్పుకొచ్చిన తల్లికి ఆపరేషన్ చేసి బిడ్డని తీసే క్రమంలో బొడ్డును కోయబోయి బిడ్డ కుడి కాలుకి, అదే కాలి బొటన వేలుకి సర్జికల్ బ్లేడు తగిలి గాయాలయిన ఘటన పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అమ్మ హాస్పిటల్ లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.మాచర్ల పట్టణంలోని 8వ వార్డుకు చెందిన లత నాగలక్ష్మి అనే గర్భిణీకి నెలలు నిండడంతో కాన్పు కోసం అమ్మ హాస్పిటల్ కి గర్భిణీని తల్లిదండ్రులు తీసుకొని వచ్చారు. లతా నాగలక్ష్మి గర్భం దాల్చిన ఏడవ నెల నుండి అమ్మ హాస్పిటల్లోనే ఆరోగ్య పరీక్షలు చేపిస్తూ మందులు వాడుతున్నారు. సోమవారం రాత్రి పురిటి నొప్పులు వస్తుండడంతో కుటుంబ సభ్యులు అమ్మ ఆసుపత్రికి తీసుకొచ్చారు. రాత్రి 9.30 గంటల సమయంలో డాక్టర్ సౌమ్య ఆపరేషన్ చేసి బిడ్డను తీశారు. ఈ క్రమంలో బేబీ కుడి కాలు కింద మరియు బొటన వేలుకు గాయమైంది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే సవేరా లాడ్జి ప్రక్కన ఉన్న గాయత్రి ఆసుపత్రికి పంపించి చికిత్స చేయించారు. ప్రస్తుతం బేబీ ఆరోగ్యం నిలకడగానే ఉంది. అయితే ఇందుకు కారణం డాక్టర్ కాదని డాక్టర్ అసిస్టెంట్ బొడ్డు కట్ చేసేటపుడు అలా జరిగిందని ఆసుపత్రి నిర్వాహకులు చెబుతున్నారు. ఏదేమైనా వైద్యుల నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది. డాక్టర్ల నిర్లక్ష్య వైఖరి పై కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అదే పెద్ద ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# టీ. సుండుపల్లి మండలం పెద్దపల్లి వాస్తవ్యులు అన్నదానం పి సాత్విక ఆధ్వర్యంలో

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ జనవరి 08 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా టి సుండుపల్లె మండలం ముడుంపాడు గ్రామం పెద్దపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు పసుపులేటి జయరామయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వారి కుమార్తె సాత్విక ఆధ్వర్యంలో పి. వెంకట సుబ్బమ్మ, పి. శారదమ్మ, పి జయపాల్, పి సాత్విక, వై. నాగరాజా, వై పద్మావతి, రాణి మొదలగువారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు, చిన్నారులకు, మరియు బాటసారులకు,08-01-2025, న గొప్ప అన్నదానం ఏర్పాటు చేసి సాత్విక ఆధ్వర్యంలో కీర్తిశేషులు పసుపులేటి జయరామయ్య కుటుంబ సభ్యులు మరియు బంధువులు వారి చేతుల మీదుగా అందరికీ వడ్డించి ఖరీదైన రుచికరమైన ఆరోగ్యకరమైన భోజనాలను మూడు పూటలా అందించి మధ్యాహ్నం సాత్విక ఆధ్వర్యంలో పి వెంకట సుబ్బమ్మ, పి శారదమ్మ, పి జైపాల్, పి సాత్విక వై నాగరాజు వై పద్మావతి రాణి ల చేతుల మీదుగా అందరికీ వడ్డించి గొప్ప మానవత్వం చాటుకున్నారు మంచి దాతృ హృదయంతో అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చిన సాత్విక కుటుంబ సభ్యులకు ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాలమంతయు ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ముక్కోటి దేవతల ద్వారా తెలిపారు ఇలాగే దయధాతృ హృదయంతో శుభకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను ఒక వారం రోజులు ముందుగా సంప్రదించాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 9030068619, 8501005384, 8096480915, 8688069374 ,9703105755,9440883354,7893603901,






## 10వేలు, 15వేలు తీసుకునే పెన్షనర్లకు

## షాక్... మెడికల్ వెరిఫికేషన్... ఎంపిడీఓ ప్రసాదరావు

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 8. వెల్దుర్తి మండలంలో 10వేలు, 15వేలు దివ్యాంగుల పెన్షన్లు తీసుకొనే వారికి పై స్థాయి మెడికల్ ఆఫీసర్ ల పర్యవేక్షణలో తనీఖీలు జరుగుతాయని వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి మండలం మొత్తం మీద 10,15వేలు పెన్షన్లు తీసుకొనే వారు 24 మంది ఉన్నారని తెలిపారు. వీరికి ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అనగా మూడు రోజులు తనీఖీ చేపట్టనున్నారని తెలిపారు. అలాగే వెల్దుర్తి కి త్వరలోనే నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి పలు వివరాలు వెల్లడించారు.






## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర

## అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన ఐ వి సుబ్బారావు.

**- ఐ.వి.సుబ్బారావు కి శుభాకాంక్షలు తెలియజేసిన మాచర్ల నియోజకవర్గ ఏపీయూడబ్ల్యుజె అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి.**

జన సముద్రం న్యూస్, మాచర్ల, జనవరి 8.ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా ఐ.వి సుబ్బారావు వరుసగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా మాచర్ల నియోజకవర్గ మీడియా మిత్రుల తరపున ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, ఐ వి. సుబ్బారావుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి చందు జనార్ధన్, ఏపీఈఎంజెఏ రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ,ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి భువనేశ్వర్,పల్నాడు జిల్లా సెక్రెటరీ పి. నాగరాజు, పల్నాడు జిల్లా కోశాధికారి వెంకటప్పయ్య మరియు పలువురు మీడియా అధికారులు, రిపోర్టర్స్ పాల్గొన్నారు.




## జంగిల్ క్లియర్ లో భాగంగా

## పిచ్చి కంప తొలగించిన పంచాయితీ అధికారులు

దొనకొండ జనవరి08 జన సముద్రం: మండలంలోతేదీ 8/1/ 2025న ప్రకాశం జిల్లా ఉప కార్యనిర్వహణ అధికారి మరియు దొనకొండ మండలం ప్రత్యేక అధికారి పి బాలమ్మ ఆదేశముల మేరకు దొనకొండ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి సలహాల మేరకు మరియు షేక్ ఆదం షఫీ మండల పరిషత్ విస్తరణ అధికారి వారి సూచనల మేరకు దొనకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి అధ్యక్షతన దొనకొండ పంచాయతీ కార్యదర్శి పోట్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బాధాపురం జగనన్న కాలనీ మరియు ఎన్టీఆర్ కాలనీలలో విపరీతంగా చెట్లు మిలిసి అడవిగా మారిన లేఔట్లను చెట్లు పీకి డ్రోజరు వేయు కార్యక్రమం జరుగుతున్నది



## ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్ట

## మహేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించిన తెలుగు తమ్ముళ్లు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది

జీలుగుమిల్లి జనవరి 8 ....తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ నివాసం వద్ద బుధవారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జన్మదిన వేడుకలకు వెళు తూ నాయకులు ఇంటి వద్ద తెలుగు తమ్ముళ్లు ఆయనకి దుస్సాల్వతో ఘనంగా సన్మానం నిర్వహించారు ఎన్ హెచ్ 365 బిబి రహదారికి శంకుస్థాపన కార్యక్రమాన్ని విశాఖ వర్చువల్ విధానంలో ప్రారంభించారు జీలుగుమిల్లి నుండి పట్టిసీమ వరకు రహదారి నిర్మాణం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం ,బీసీ సెల్ ప్రెసిడెంట్ తోట బాలరాజు, సీనియర్ నాయకులు గద్ద సుబ్రహ్మణ్యం, తెలుగు యువత సెక్రటరీ పేరు బోయిన దామోదర్, పరిమి రాంబాబు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## స్వతంత్ర న్యూస్ ఛానల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్

లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ జనవరి 8

లక్కిరెడ్డిపల్లి టిడిపి కార్యాలయంలో 2025 స్వతంత్ర %జ% ఛానల్ క్యాలెండర్ ను మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ అవిస్కరించారు.ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ... లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలకు,మండిపల్లి అభిమానులకు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర న్యూస్ ఛానల్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా వ్యవహరిస్తు క్షణాల్లో వార్తలను వీక్షకులకు అందజేయడం ఎంతో శుభపరిమాణమని, వార్తలు అందించడంలో ఎక్కడ రాజీ పడకుండా వాస్తవాలను ప్రజలకు అందించుచుండడం అంనదించదగ్గ విషయం అన్నారు.ఇంకా రానున్న రోజుల్లో మంచి పేరు తీసుకొచ్చి ప్రజలు మన్నలను పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమం లోరాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం డి షఫీ నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామరాజు, సయ్యద్ మక్బుద్, ముక్తార్ హమద్, రిజ్వాన్, మల్లికార్జున, చోట, బోనాల ధన టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపిపార్టీ పామిడి మండల అధ్యక్షుడునిగా ఏకగ్రీవంగా అంజి నాయక్ ఎన్నిక



జనసముద్రం న్యూస్ జనవరి 08 ( పామిడి )

భారతీయ జనతా పార్టీ పామిడి మండల అధ్యక్షులు చౌహన్ అంజినాయక్ జిల్లా జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు ఆర్ఓ సింగంశెట్టి విశ్వనాథ్ ఏఆర్ఓ 42 బూత్ అధ్యక్షులు మరియు క్రియాశీలక సభ్యులు సీనియర్ నాయకులు అందరూ కలిసి సమావేశం గావించి నన్ను బుధవారం రోజున మరొకసారి పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు గాను మరొక్కసారి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నా ఎన్నికను స్వాగతించిన వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు నా యొక్క సులాభం చూసుకోకుండా పార్టీలో సీనియర్ నాయకులు అందరికీ కలుపుకొని వెల్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## పామిడి అనంతగజ గరుడ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో లో ఘనంగా వైకుంఠ ఏకాదశి



జనసముద్రం న్యూస్ జనవరి 08 ( పామిడి )

స్థానిక పామిడి పట్టణంలో వెలిసిన అనంత గజ గరుడ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం ఆరు గంటలకు విష్ణు సహస్ర పారాయణం, 7. 30గంటలకు పల్లకి సేవ అనంతరం మంత్రపుష్పం మహా మంగళ హారతిఉదయం 8 గంటల నుంచి ఉత్తర ద్వారం నుంచి సర్వదర్శనమురాత్రి 8 గంటలకు ఊంజల సేవ 9 గంటలకు మహా మంగళహారతి( ఏకాంత సేవ )భక్తాదులందరూ దేవదేవుని దర్శనం చేసుకుని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయణల అనుగ్రహం పొందగలరని కోరుకుంటున్నాము శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయణ దేవస్థానం (తగ్గు దేవాలయము) దేవాలయ ధర్మకర్త, సాయి ప్రకాష్,ఈఓ కృష్ణయ్య, తెలియజేశారు.

## ఇక నుండి అధికారికంగా నిర్వహించనున్న వడ్డే ఓబన్న జయంతి



జనసముద్రంన్యూస్, జనవరి 8.జనవరి 11న తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ని రాష్ట్ర పండుగ గా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ విభాగ అధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.






## బెల్ట్ షాపులు పై ఎక్స్చేంజ్ సీఐ మెరుపు దాడి

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.08.

ఈరోజు గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామంలో ఒక బెల్ట్ షాపు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు కేసును గుర్తించి అతని వద్ద నుంచి 180 మిల్లీలీటర్ల 8 బాటిళ్లను స్వాధీనం చేసుకున్న కేసు నమోదు చేశారు ఎక్సేంజ్ సిఐ వెంకటరమణ తెలిపారు.



## ఇనాం పదం తొలగించి రైతు వారి పట్టా భూములుగా నమోదు చేయాలి

పుల్లలచెరువు ,జనవరి 8 జనసముద్రం న్యూస్.పుల్లలచెరువు మండలం చౌటపల్లి రెవిన్యూ గ్రామంలో గల భూములను ఇనాం భూములుగా రికార్డులలో తప్పుగా నమోదు చేశారని చౌటుపల్లి రైతులు ఈరోజు గ్రామ సచివాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆవేదన వ్యక్తం చేశారు ఈ భూములు 1952 కు ముందు ఇనాముగా ఉండేవని వాటిని అప్పటి అధికారులు విచారణ చేసి ఇనాం తొలగించి 1972లో రైతు వారి పట్టా భూములుగా రికార్డులో చేర్చి రైతులకు పట్టాలు, పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వడం జరిగింది అయితే దీనికి సంబంధించి ఇటీవల జరిగిన భూమి రి సర్వేలో భాగంగా రెవెన్యూ అధికారులు మరలా ఇనాం అని తప్పుగా నమోదు చేయడం జరిగింది. దీనివలన చౌటపల్లి రైతులు ఈ భూములకు సంబంధించి క్రయ విక్రయాలు జరుపుకొనుటకు రిజిస్ట్రేషన్లు చేసుకొనుటకు ఇబ్బందులు పడుతున్నారు సంబంధిత అధికారులు ఈ సమస్యను గుర్తించి ఇనాం అనే పదమును రికార్డులలో నుండి తొలగించి రైతు వారి పట్టా భూములుగా నమోదు చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేయుచున్నారు,ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్ మహానగర పాలక సంస్థ: మల్కాజ్గిరి 28 ప్రతి షాపు ముందు చెత్త డబ్బాలు ఏర్పాటు చెయ్యాలి

### ఉప కమీషనర్ జి రాజు.

ప్రెస్ నోట్ తేదీ.08.01.2025 మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 08: ప్రతినిధి



మల్కాజిగిరి సర్కిల్ స్వచ్ఛ భారత్ లో భాగంగా జీ.హెచ్.ఎం.సీ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి షాపు/వాణిజ్య సముదాయాల ముందు ప్రజలకు ఉపయోగపడేలా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమీషనర్ జి రాజ సూచించారు. సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి లో ఓ షాపు దగ్గర సహాయక వైద్య అధికారి డా. మంజుల కలిసి చెత్త డబ్బాను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఉప కమీషనర్ మాట్లాడుతూ డబ్బా కనీసం 30 లీటర్ల సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. అస్సలు లేకపోవడం కానీ, చిన్న డబ్బా, పాత బకెట్లు, పెయింట్ డబ్బాలు, థర్మాకోల్ డబ్బాలు, తట్టలు వంటివి అనుమతించమని చెప్పారు. డబ్బాలను వెంటనే ఏర్పాటు చేయకపోతే సదరు షాపుకు కనీసం రూ.5 వేలు జరిమానా లేదా షాపు లైసెన్స్ రద్దు చేసి షాపును మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చెత్త డబ్బాను ఏర్పాటు చేసుకోవడంతో పాటు తప్పకుండా బాధ్యతగా దానిని స్వచ్ఛ ఆటోలకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. దీనితో రహదారుల పై పడే చెత్త 70 శాతం తగ్గుతుందన్నారు. సర్కిల్ పరిధిలో ఉన్న అందరు వ్యాపారులు సహకరించి చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని మల్కాజ్గిరి సర్కిల్ ఉప కమిషన్ జి రాజు ప్రజలను విజ్ఞప్తి చేయడం జరిగింది.



## ఆర్థిక సహాయం అందజేత

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 8 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన ధరావత్ శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ /డాక్టర్ మోహన్ నాయక్ గారు వారి కుటుంబానికి పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జి శ్రీనివాస్ నాయక్ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి. శివ, శంకర్, జగన్, మోతిలాల్, విట్టల్, గోపాల్, స్వామి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు



## తహసిల్దార్ కార్యాలయంలో టా ప్ర ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 8 హుజురాబాద్)

హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోడెం కనకయ్య చే తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ టా ప్ర హుజురాబాద్ ఎస్ టి ఓ శాఖ అధ్యక్షులు శనిగరం నరేందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరింప చేయనైనది. ఇట్టి కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ తో పాటు ఈపీఎఫ్ 95 మరియు సీఎం పిఎఫ్ 98 సింగరేణి కార్మికుల కొరకు అప్రమత్తంగా పనిచేస్తున్నటువంటి పెన్షనర్స్ అసోసియేషన్ టా ప్ర అని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వము ఎన్పీఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వము తన మేనిఫెస్టోలో పొందుపరచి వాగ్దానము చేసిన ప్రకారము పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసినారు. ఈపీఎఫ్ 95 సింగరేణి కార్మిక పెన్షనర్స్ కు కనీసం 15 వేల రూపాయ ల పెన్షన్ చెల్లించాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము తాను ఇచ్చిన మాట ప్రకారం నూతన పిఆర్సి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆరు నెలల లోపు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం సరియైన విధానము కాదని తక్షణమే నూతన పిఆర్సి ని జూలై 2023 నుండి అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్నటువంటి నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తాటి శేఖర్ ,టా ప్ర జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్, రావికంటి రామకృష్ణయ్య, హుజూరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, నాయకులు సొల్లేటి మల్లారెడ్డి ,గొట్టే జమదగ్ని ,గంగిశెట్టి సాంబయ్య, తాటిపాముల కనుకయ్య, తౌటమ్ శ్రీహరి ,తాళ్లపల్లి రామకృష్ణ, మునిగంటి రవీందర్, ముక్క మొగిలయ్య ,చింత సమ్మయ్య, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు





## మాజీ సర్పంచ్ ఇర్ప మమత రాజేష్ కుటుంబాన్ని పరిమర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.

జనసముద్రం న్యూస్ జనవరి 8

మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ ఇరుపమమత రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గత మూడు రోజుల క్రితం మాజీ సర్పంచ్ మామ ఇరుప పాపులు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది ఈరోజు ఉదయం వారి కుటుంబాన్ని పరమార్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ గ్రామ అధ్యక్షులు రావూరు శరత్ యువజన నాయకుడు ఇరుప రాజేష్ బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మురళి నాయక్ మాజీ సర్పంచ్ సింగారం బానోత్ శ్రీను యాకయ్య కస్తాల నవీన్ చిలకపత్తిని పుల్లయ్య ప్రవీణ్ సురేష్ కొత్తపేట గంధంపల్లి బిఆర్ఎస్ పార్టీ గణేష్ అన్న యువసేన సభ్యులు ఆ పార్టీ ముఖ్య శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్వో ముంతాజ్ బేగం వినతి పత్రం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్

వెల్దండ,జనవరి,09(జనసముద్రం న్యూస్)

మా గ్రామాలమీదుగా మైనింగ్ వాహనాలు రోజుకు 100 లారీలు కు పైగా గ్రామాల నుండి వెళుతున్నాయి ఇలా వెళ్లడం వలన శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నం తింటుంటే మన్ను తిన్నట్టుగానే ఉంది ఇంట్లో మొత్తం దుమ్ము నిండుకుంటుంది చిన్నపిల్లలుకు. పెద్దలకు యాక్సిడెంట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఈ లారీలు గ్రామాల నుండి కాకుండా వేరే దారి నుండి వెళ్లే విధంగా చూడాలని కడ్తాల్ ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే వీరి మీద చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాలపల్లి రామకృష్ణ సేవలల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్పత్ నాయక్ నాయక్ పాల్గొన్నారు



## బిసి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.08,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా క్యాలెండర్ ను యాదగిరిగుట్టలోని కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు,సాబన్ కార్ వెంకటేష్,దేవరకొండ నరసింహాచారి,గాజుల క్రాంతి కుమార్,అశోక చారి,ఎరుకల వెంకటేష్ గౌడ్,బొజ్జ సాంబేష్,శ్రీరామ్ మూర్తి,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి కళాకారులకు గ్రామీణ కళాజ్యోతి అవార్డులు - కరీంనగర్ జిల్లా ఇంచార్జి

చిగురుమామిడి మండలం..జనవరి..08:( జన సముద్రం న్యూస్)ఫోక్ ఆర్ట్స్ అకాడమీ మరియు తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ కళాజ్యోతి అవార్డుల కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,మేయర్ వై సునీల్ రావు గారుల చేతుల మీదుగా చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ కు సహాయ కార్యదర్శి మల్లం బాలయ్యకు గ్రామీణ కళాజ్యోతి జీవన సాఫల్యం అవార్డులు కళాభారతిలో ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్, ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి, జి కృపాదానం, సల్వాజీ ప్రవీణ్, నల్లగొని రమేష్, చందబోయిన పరుశరాములు ,పెనుకుల తిరుపతి, రాజయ్య, నిలుగొండ కిషన్, శ్రీరామోజు రాములు, గందె కొమురయ్య, శ్రీమూర్తి సమ్మయ్య, మురళి, మల్లయ్య పిట్టల సంపతి దొంగల రాజయ్య కోదూరు తిరుపతి పొలవేణి సంపత్ రామ్చంద్రరెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# ఖబర్దార్ బిజెపి పార్టీ నాయకుల్లారా

**మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.**

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్**






(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 8 హుజురాబాద్)

వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి పార్టీ మాజీ ఎంపీ రమేష్ బీదూరి మరియు మోడీ దిష్టిబొమ్మను హుజురాబాద్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం వచ్చాక మహిళల పట్ల,దళితుల పట్ల అనేక దాడులు జరిగాయని చట్ట సభలకు వెళ్లే నాయకులు ఒక మహిళా ఎంపీ అని చూడకుండా ఈవిధంగా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు? మహిళల పట్ల కించపరిచే విధంగా మాటలు.మాట్లాడడం దురదృష్టకరమని.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకపక్క మహిళలను మేము చాలా గౌరవిస్తామని. చెప్పుకుంటూ. మరోపక్క వారి పార్టీ నాయకులు మహిళలను అగౌరవపరిచే మాటలు మాట్లాడుతున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు?ప్రియాంక గాంధీ కి వెంటనే బిజెపి పార్టీ మరియు మాజీ ఎంపీ రమేష్ బీదూరి క్షమాపణ చెప్పాలని,బిజెపి పార్టీ రమేష్ బీదూరిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని.. ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ పక్షాన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బిజెపి పార్టీనహెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు , ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్ , మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్ , రేణుకుంట్ల సందీప్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బండ నవీన్ ,శనిగరం తరుణ్ కుమార్, మార్క సురేందర్ ,చిట్యాల రేవంత్ యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్ , నవీన్, నరేష్ , కొండ్ర నాగరాజు, మోరే అజయ్, నాగరాజు, వంశీ, అజిత్ , సంపత్ ,వినయ్ రాజేష్ ,చక్రి ,అన్వేషపాల్గొన్నారు, ఎండి రామి జూ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ 'దిశా' కేంద్ర ప్రభుత్వ పథకాల పై సమీక్షా సమావేశ






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ జనవరి 08: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తూ బలహీనవర్గాల ప్రజలకు చేయూతనందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా సమస్యలను చర్చించడానికి కాకుండా పరిష్కరించడానికి సమావేశమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ హాజరై అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మేడ్చెల్ ఎంఎల్ఎ మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఎ మర్రిరాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎంఎల్ ఎ బండాం లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎంఎల్ఎ వివేకానంద, శేర్ లింగంపల్లి ఎంఎల్ఎ అరికెపూడి గాంధి, మెంబరు సెక్రటరీ జిల్లా కలెక్టరు గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ ఈటెలరాజేందర్ జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలును, పురోగతిన సమీక్షించారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా నిర్వహిస్తున్న పథకాల ద్వారా ఎంత మందికి లబ్దిచేకూరుతుందో, అవసరమైన సలహాలను, సూచనలకు అధికారులకు తెలపారు. అధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ఎక్కువగా పరిష్కారం కాని సమస్యల పై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు. తదుపరి జరిగే దశ సమావేశంలో జహెచ్ఎంసి అధకారులను కూడా భాగస్వామ్యులను చేయాలన ఛైర్మన్ సూచంచారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకం ద్వారా జీల్లాలో గ్రామణ పేదలకు 18014జాబ్ కార్డులు అందించి 19378 మందికి రూ. 144.62 లక్షల వేతనలు అందించామని డిఆర్డిఎ పిడి సాంబశవరావు వివరించారు. వనమహొత్సంలో జిల్లా వందశాతం లక్ష్యాలను సాధించామన్నారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద జిల్లాలో 50 మందికి ఎస్ హెచ్ జి గ్రూపుల వారికి బ్యాంకు రుణాల ద్వారా రెడి టూఈట్ భాగంలో పచ్చళ్లు, స్నాక్స్ ప్రాసెస్ మిషినరీ యూనిట్లను 3.69 కోట్ల రూపాయలతో అందజేసామన్నారు. జాతీయ సామాజక సహాయ పథకం కింద వృద్దాప్య, వితంతు, వికలాంగుల వంట 11 కేటగిరిలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 14.630 మంది కి రూ. 40,35,550/- ఫింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దుండిగల్, కండ్లకోయ,రాయలపూర్, తుర్కపల్లిలో సంసద్ ఆదర్స్ గ్రామ్ యోజన కింద అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ పథకం క్రింద 61 గ్రామాలలో మరుగుదొడ్ల వినియోగం పై ప్రజల్లో అవగాహన, సెప్టిక్ ట్యాంక్ ల నిర్వహణ, ప్లాస్టిక్ బహిష్కరణ వంటి అంశాల పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. జాతీయ పట్టణ జీవనోపాధ మిషన్ కింద మెప్మా ద్వారా పట్టణ పేదల పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకం లో 3305 మందికి ఉపాధికల్పించడం జంగిందన్నారు. సమగ్ర శిక్షా అభియాణ్ పథకం కింద జల్లాలో 505 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 85,998 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనుం, యూనిఫాం అందంచడం జరుగుతుందన జిల్లా విద్యాశాఖ అధాకారి తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద జల్లాలో సూక్ష్మ పంశ్రమలు సేవా మరియు ఉత్పత్తిరంగంలో 86యూనిట్లు పూర్త చేసామని475.14 లక్షలరూణాలు సబ్సిడితో అందించామని జిల్లా పరిశ్రమశాఖ అధికారి ప్రశాంత్ తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల పథకాల పురోగతి వివరాలు తెలిపిన అనంతరం ఛైర్మన్ వారి వారి శాఖలకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేస్తూ ఏలాంటి సమస్యలు ఉన్న కలెక్టరు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జల్లా అధకారులకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చేందుకు జల్లాయంత్రాంగం అన్ని వేళల కృషి చేయాలని అందుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. ఎంపల్ఎలు తమ తమ నియోజకవర్గాల సమస్యలను ఛైర్మన్, కలెక్టరు దృష్టికి తెస్తూ తగిన సలహాలను సూచనలను వివరించారు. ప్రజా ప్రతినిధుల సలహాలను, సూచనలను తప్పక పరిగణిస్తూ, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళతామని జిల్లా కలెక్టరు గౌతం తెలపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూంపల్లి గ్రామంలో పల్లె దావఖాన్ నిర్మించాలి. గ్రామంలో పల్లె దావఖాన్ నిధులు మంజూరైన నిర్మాణం చేపట్టకపోవడంతో అధికారుల పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



జన సముద్రం న్యూస్ సదాశివ నగర్ జనవరి 8

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్న ఫోర్ట్స్ రూంలో పల్లెదవ ఖానా ఉంది పాఠశాలలో స్పోర్ట్స్ రూమ్ పల్లె దావఖాన కు వాడుకుంటున్నారని అంతేకాకుండా భూంపల్లి గ్రామంలో పల్లె దవఖాన నిధులు మంజూరయ్యాయని గ్రామస్తులు పేర్కొన్నారు కానీ ఆ నిధులు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియని అయోమయంలో గ్రామస్తులు ఉన్నారు గత ప్రభుత్వం ఆయాంలో నిధులు మంజూరైన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ స్పోర్ట్స్ రూంలో పల్లె దావఖాన్ ఉన్నది కానీ అది విద్యార్థులకు స్పోర్ట్స్ రూమ్ అవసర పడుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు ఇందులో ఫర్నిచర్ కూడా పట్టడం లేదని హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్లు అంటున్నారు అధికారులు స్పందించి భూంపల్లి గ్రామంలో పల్లె దావఖాన నిర్మించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు అంతేకాకుండా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి భూంపల్లి లో హెల్త్ సబ్ సెంటర్ నిర్మించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు గ్రామంలో విష జ్వరాలతో చిన్నారులు చనిపోవడం మరియు వారికి సరపడా ఫర్నిచర్ లేకపోవడంతో ఇబ్బంది అవుతుందని హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు అంటున్నారు



## బిజెపి కార్యాలయంపై దాడి హేయమైన చర్య

జనసముద్రం ప్రతినిధి పీ శ్రీనివాస్.నిన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ బుధవారం ఆమనగల్లు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.పథకం ప్రకారమే కిరాయి కాంగ్రెస్ గూండాలు బిజెపి కార్యాలయం పై దాడికి ఒడిగట్టారు..ఈ కాంగ్రెస్ గూండాలకు పోలీసులు కొమ్ము కాస్తున్నారు.కాంగ్రెస్ తెర లేపుతున్న ఈ భౌతిక దాడుల సంస్కృతిని గాని బిజెపి మొదలుపెడితే..ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు నిలబడవు, ఏ కాంగ్రెస్ నాయకుడు రోడ్డు పై తిరగలేడు ఖబడ్దార్మజిఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ గోరటి నర్సింహా, సుందుర్ శేఖర్, బైకని శ్రీశైలం యాదవ్, చెక్కల లక్ష్మణ్, దుడ్డు కృష్ణ, చెన్నకేశవులు, విక్రమ్ రెడ్డి, తల్లోజు విజయ్ కృష్ణ, కో ఆప్షన్ మెంబర్స్ మేడిశెట్టి శ్రీధర్, పాషా, బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు బుచ్చయ్య, గోజ్జె నందు, శ్రీను, వడ్డే రాజు, బైకని అశోక్, నాగిళ్ల లక్ష్మణ్, పద్మ ప్రశాంత్, వరికుప్పల శ్రీనివాస్, గోరటి గిరి, ఎర్రవోలు మహేష్, ఎర్రవోలు రాజు, వరికుప్పల రాఘవేందర్, సందీప్, చెన్నకేశవులు, పవన్, బాలు, భాస్కర్.తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అధ్యక్షతన అధికారులతో సమావేశం

**– గ్రంథాలయంలో నూతన భవనాల నిర్మాణం కొరకు అధికారులతో సర్వసభ సమావేశం**

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు శ్రీ అవైస్ రెహమాన్ చిస్తి గారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ కె. సత్యనారాయణ జిల్లా విద్యాశాఖ అధికారి , శ్రీమతి ఎస్. మమత ప్రాజెక్ట్ ఆఫీసర్ అడల్ట్ ఎడ్యుకేషన్ , శ్రీ ఎం. శ్రీనివాస చారి, జూనియర్ అసిస్టెంట్ జిల్లా పంచాయతీ కార్యాలయం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ మరియు సిబ్బంది పాల్గొనడం%ఱ% జరిగింది.ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం గుండాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, వలిగొండ ,తుర్కపల్లి శాఖ గ్రంథాలయాలు భావన నిర్మాణాలకు ఆమోదం, ఆలేరు రామన్నపేట శాఖ గ్రంథాలయాలలో భవన మరమ్మత్తులు ఆమోదం, జిల్లా కేంద్ర గ్రంథాలయం,జిల్లాలోని శాఖా గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించుట కొరకు ఆమోదం తెలిపినారు..



## ప్రజా సమస్యల పరిష్కారం,లో రాజకీయాలకు తావుండరాదు ఎమ్మెల్యే కసిరెడ్డి నారయణరెడ్డి

జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్:ఆమనగల్లు మున్సిపాలిటిలో సాధారణ నిధులు రూ.83 లక్షలతో చేపట్టే సి.సి రోడ్లు, అండర్ డ్రైనేజి నిర్మాణపనులకు శంకుస్థాపనలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం పట్టణ అభివృద్ధిలో రాజకీయాలకు తావుండరాదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతగా పూర్తి కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలంతా పర్యవేక్షించాలని ఆయన పేర్కొన్నారు.ఆమనగల్లు మున్సిపాలిటిలో సాధారణ నిధులు 83 లక్షల రూపాయలతో చేపట్టే సి.సి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ కమీషనర్, పాలకవర్గంతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల. అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పకడ్బందిగా అమలుచేస్తూ.. ఈ సంక్రాంతి నుండి మరిన్ని పథకాలు ప్రారంభించనున్నదని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. మున్సిపాలిటి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించేలా చూడాలని మున్సిపల్ కమీషనర్, పాలకవర్గానికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో . మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్.వైస్ చైర్మన్ దుర్గయ్య. మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ.వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి.మున్సిపల్ కమిషనర్ వసంత.మున్సిపల్ కౌన్సిలర్లు. డైరెక్టర్లు. రమేష్.శ్రీశైలం.కండెరంగయ్య కాంగ్రెస్ సభ్యులు.శ్రీనివాస్ గౌడ్. ధనంజయ. మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానయ్య. మాజీ ఎంపీపీ అనిత విజయ్. శివలింగం.అప్పం శీను. ఖాదర్ ఖాద్రి.గాజుల శీను.వెంకట్ రెడ్డి. సురేష్.శ్రీనివాస్ రెడ్డి.మల్లేష్ నాయక్..తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.08,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ తుర్కపల్లి మండలం పల్లెపాడు వద్ద ఆగి ఉన్న 5కిమీ కాల్వ పనులు పూర్ధి చేయించి కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా వడపర్తి,అనంతారం,తాజ్ పూర్,హన్మపురం,భువనగిరి చెరువులు వడపర్తి కత్వ నుండి భువనగిరి మండలంలోని గ్రామాలకు మరియు బీబినగర్ చెరువుకు నీటిని విడుదల చేసిన సందర్బంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు చేశారు నీటిని విడుదల చేయటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు గత పాలకుల వైఫల్యంతో రైతులు నష్టపోయరని అన్నారు.రైతులతో అధికారులతో మాట్లాడి సమిష్టి కృషితో ఈ రోజు కాల్వ పనులు పూర్థి అయ్యాయని అన్నారు.5కిమీ ఆగి ఉన్న కాల్వను 10రోజుల్లో పూర్థి చేసామని గత పాలకులు పది ఏండ్లు అయిన పూర్థి చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ,పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,స్థానిక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహనాలతో ప్రమాదకరంగా మారుతున్న పొనకల్ వారసంత

**- రహదారి గుండా పెరుగుతున్న వ్యాపారస్తుల ప్రయాణికుల వినియోగదారుల రద్దీ**

**- వేరే స్థలంలోకి మార్చాలని ప్రయాణికులు పట్టణ ప్రజలు వినియోగదారులు కోరుతున్నారు**





ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 8 జనసముద్రం న్యూస్

ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలంలో ని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వారసంత అదిలాబాద్ జిల్లాలోని అతి భారీ సంతల్లో ఒకటి అలాంటి వారసంత జాతీయ రహదారి గుండా ఒక కిలోమీటర్ పొడవునా సాగడంతో జాతీయ రహదారి గుండా వెళ్లే వాహనాలకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు. మండలంలోనే అతి పెద్దదైన వారసంత అందులోను పెరుగుతున్న వినియోగదారుల రద్దీ రోడ్డుపైనే నిల్వ ఉంచిన తోపుడు బండిలు రోడ్డుకు కనీసం ఒక రెండు మీటర్ల దూరం కూడా లేకుండా ఏర్పాటు చేసిన కూరగాయలు గాని మసాలాలు గాని చిరు వ్యాపారస్తులైనటువంటి బట్టల షాపులు గాని జాతీయ రహదారి గుండా ఆనుకొని ఉండడంతో ఎలాంటి సమయంలోనైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని. పట్టణ ప్రజలు అంటున్నారు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే మార్కెట్ వారసంతపై తగు పరిష్కారం తీసుకొని వేరే స్థలంలోకి మార్చాలని పట్టణ ప్రజలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం09,జనవరి,2025

# శ్రీకృష్ణునిగా దర్శనం ఇచ్చిన భద్రాద్రి సీతా రాముడు.

జనసముద్రం జనవరి 8 బ్యూరో :
వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనం దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుం.
భద్రాచలం దివ్య క్షేత్రంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా బుధవారం సీతారామచంద్రస్వామి వారు శ్రీకృష్ణ పరమాత్మగా భక్తులకు దర్శనం ఇచ్చారు.
శ్రీకృష్ణ అవతారంలో దర్శనం ఇచ్చిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శించుకున్న భక్తులు హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ స్వామివారిని ప్రార్థిస్తూ ఉభయతెలుగు రాష్ట్రాలలో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వుభయ తెలుగురాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందాలని శ్రీకృష్ణ పరమాత్మను వేడుకొన్నారు.
భద్రాచలంలో గురువారం పవిత్ర గోదావరి నది తీరాన హంస వాహనంలోస్వామివారికిపోత్సవం అనంతరం ముక్కోటి ఏకాదశి శుక్రవారం ఉదయం వైకుంఠ ద్వార దర్శనం జరుగుతాయని, జిల్లా అధికారలు క్రమశిక్షణతో



నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులు పొందాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అదుపుతప్పి చెట్టును ఢీకొన్న లారీ

## క్లీనర్ మృతి డ్రైవర్ కు తీవ్ర గాయాలు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 8 హుజురాబాద్)
హుజరాబాద్ మండలంలోని సింగపూర్ మాందాడి పల్లె వద్ద లారీ అదుపుతప్పి చెట్టును ఢీకొంది.ఈ సంఘటనలో ఒకరు మృతి చెందారు మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు.బుధవారం రోజున తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. సుమారు గంటకు పైగా జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోవడం వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన క్లీనర్ మరియు డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది క్రేన్ సహాయంతో లారీలో నుండి సుమారు గంటసేపు ప్రయాసపడి బయటకు తీసినారు. సిఐ తిరుమల్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.
మార్గమధ్యలో క్లీనర్ మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురికి తరలించారు.

# ఆలేరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వాగు లో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం 3కోట్ల46 లక్షల 60వేల రూపాయల నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.అనంతరం కొలనుపాక గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఆలేరు పట్టణంలో 50లక్షల రూపాయల నిధులతో మహిళా శక్తి భవనం,తో పాటు ఇందిరమ్మ డెమో ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశారు.
ఆ తర్వాత గుండ్ల గూడెం గ్రామంలో 5లక్షల రూపాయల నిధులతోసీసీరోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు. ఆలేరు మండలం శారజిపేట గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ 3కోట్ల46 లక్షల 60 వేల నిధులతో ఈ చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం జరుగుతుందని,ఈ చెక్ డ్యామ్ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.
గంధమల్ల నుండి మరోసారి రైతులకోసం నీటి ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ నుంచి రైతులకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు.
అవసరమయ్యేలబ్ధిదారులకురేషన్‌కార్డుఅందజేయనున్నట్లు తెలిపారు.
గ్రామాల్లో ఈ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు గ్రామాల్లో మిగిలిపోయిన రోడ్లను భవనాలను నిర్మాణం చేసుకొని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు..

# భద్రాద్రిలో ప్రముఖసినీనటిచే

## హరికథా కాలక్షేపం



జనసముద్రం జనవరి 8
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.
భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారంనాడుకల్యాణ మండపం వద్ద శ్రీకృష్ణ అవతారం దర్శనం సందర్భంగా ప్రముఖ సినీనటి సంఘసేవాకర్త హిందూ ధర్మ వాది పడాల కళ్యాణి (కరా టేకల్యాణి) గారి హరికథ కాలక్షేపం జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హరికథ కాలక్షేపాన్ని తిలకించి ఆనందించారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీల్లో గెలిచిన విజేతలు బహుమతి ప్రధానం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
విశ్వ హిందూ పరిషత్ భువనగిరి మాతృ శక్తి విభాగం అద్వర్యం లో స్థానిక విద్యా నగర్ లో సంక్రాతి ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ లో మహిళా విభాగాన్ని మాతృ శక్తి విభాగం అని పిలుచుకోవడం లో ఉన్న ఔనత్యాన్ని వివరించారు, హిందూ సమాజం స్త్రీ ని శక్తి స్వరూపంగా చూస్తుంది అని ఇదే ప్రపంపంచం లో అరుదు అని తెలిపారు, జిల్లా మాతృ శక్తి ప్రముఖ్ బొక్క అరుణ జ్యోతి మాట్లాడుతూ జిల్లా లో మహిళా సత్సంగాలు ప్రారంభించామని అన్ని బస్తిలలో మహిళలు సత్సంగాల్లో పాల్గొని మన సంస్కృతిని కాపాడాలని పిలుపునిచ్చారు, కార్యక్రమం లో విజేతలకు బహుమతులు ఇచ్చి సత్కరించారు కార్యక్రమంలో జిల్లా మాతృశక్తి సేవా ప్రముఖ్ శ్రీమతి దోగిపర్తి శ్రీదేవి, నాగమణి,శోభారాణి, సంధ్య, గంగా లలితా, చామ రవీందర్, సహాదేవ్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం

## -ఘట్కేసర్ మున్సిపాలిటీలోని పలు సమస్యలపై మాట్లాడిన చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.08)
జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఐడిఓసి (కలెక్టర్) కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ 'దిశా' కేంద్ర ప్రభుత్వ పథకాల పై సమీక్షా సమావేశ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ మరియు జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మునిసిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషించాల్సిన విషయం అని,ఘట్కేసర్ మున్సిపాలిటీ లో 100 పడకలఆసుపత్రిఏర్పాటుకుకృషిచేయాలనీ,అదేవిధం గా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కూడా ఏర్పాటు చేయాలనీ,మరియు బస్తి దవాఖానలో చికిత్స చేసే పరికరాలు ఏర్పాటు చేయాలనీ కోరుతూ రైల్వే వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన వారికీ త్వరగా నష్ట పరిహారం అందించి వంతెన పనులు పూర్తి చేయాలనీ,అదేవిధంగా జిల్లా బస్సుల రాకపోకలకు దారి ఏర్పాటు చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి,కేపీ వివేకానంద,బండారి లక్ష్మ రెడ్డి,మేయర్ లు,డిప్యుటీ మేయర్ లు,చైర్పర్సన్ లు,వైస్ చైర్పర్సన్ లు,కమిషనర్ లు,ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన-2025-క్యాలెండర్ ఆవిష్కరణ.





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
జిల్లా ప్రజా పరిషత్, యాదాద్రి భువనగిరి కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం, యాదాద్రి భువనగిరి శాఖ - 2025 క్యాలెండర్ ఆవిష్కరణ యెన్. శోభారాణి ముఖ్య కార్యనిర్వహణాధికారి, శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఏపాల సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ గావించబడినది. సీఈఓ మేడం మాట్లాడుతూ
ఈ సంవత్సరంలో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని మన శాఖకు మంచి పేరు తేవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాస్(ఎంపీడీవో భువనగిరి) టీజీవో జిల్లా కార్యదర్శి , శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు (ఎంపీడీవో బీబీనగర్), యాకుబ్ నాయక్( ఎంపీడీవో రామన్నపేట) కార్యదర్శి, జిల్లా ఎంపీడీవోల సంఘం, పి. శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షులు, ఏ. హరి శివకుమార్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జి. జ్ఞాన ప్రకాష్ రెడ్డి, మినిస్ట్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి ఇలియాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# ఎంజాయ్ చేయడానికి దొంగతనాలే మార్గం కాదు

**- 24 గంటలలో దొంగతనాన్ని చేదించిన మహబూబాబాద్ పోలీసులు**
**- బంగారం, వెండి మరియు నగదు మొత్తం:26,50,000/-,**
**- మహబూబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 8
మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పోలీస్ స్టేషన్ నందు తేది: 07/01/2025 రోజున ఏరనాగి సీతారాములు తండ్రి వెంకటయ్య, అను అతను పిఎస్ నర్సింహులపేట వచ్చి తన ఇంట్లో దొంగతనం అయినది అని దరఖాస్తు ఇవ్వగా దర్యాప్తు ప్రారంభించి అందులో భాగంగా అనుమానస్పద వ్యక్తులను విచారిస్తున్న క్రమములో కోటగిరి రవి తండ్రి లక్ష్మీనర్సు, నర్సింహులపేట అను అతని పై అనుమానం రాగా అతనిని అదుపులో తీసుకొని విదారించగా నేరము ఒప్పుకొని గత కొంతకాలంగా కొన్ని అతనికి అప్పులు అయ్యి ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. కానీ అతను సంపాదన తో తన అప్పులు తీరవని ఎలాగైనా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో తేది: 06/01/2025 న మధ్యాహ్నం వ్యవసాయ పనులు చూసుకొని భోజనానికి అతని ఇంటికి రాగా మా బజారులో నివసించే ఏరనాని సీతారాములు మా ఇంటి వద్ద ఉన్నాడు. అతను గత కొద్ది సంవత్సరాలుగా వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు వారి ఇంట్లో ఎల్లవేళలా ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటాయని అందరూ అనుకుంటూ ఉంటారు. అతని కి కూడా డబ్బులు అవసరం ఉండగా ఒక సంవత్సరం క్రితం అతని చిన్న కొడుకు అయినా ఏరగాని రవి వద్ద 2 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాను. సీతారాములు భార్య ఐదు నెలల క్రితం చనిపోయినది, అతని పెద్ద కొడుకు ఆరోగ్యం బాగా లేనందున అతని పెద్ద కొడుకు మరియు కోడలు హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్ళినారు. అతని చిన్న కుమారుడు మరియు చిన్న కోడలు ప్రతిరోజు ఉద్యోగరీత్యా స్కూల్ కి ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తుంటారు. అతని మనుమరాలు కూడా తోగుర్ లో చదువుకోవడానికి ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తుంటుంది. ఆ సమయంలో వారి ఇంటి వద్ద ఎవరు ఉండరు అని అతనికి అనిపించి అతని అప్పులు తీర్చడానికి మరియు జల్సా లైఫ్ ను ఎంజాయ్ చేయడానికి అవసరమైన డబ్బులు వారి ఇంటి వద్దనే దొరుకుతాయని గ్రహించి దొంగతనం చేయడానికి అదే సమయం అదునుగా భావించి సీతారాములు అతని ఇంటి వారితో మాటల్లో పడి ఉండగా అతను సుమారు మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో వారి ఇంటికి వెళ్ళినాను, వారి ఇంటి మెయిన్ దర్వాజాకు డోర్ కు తాళం వేయకుండానే ఉంది. వెంటనే అటు ఇటు చూడగా ఒక ఇనుప రాడ్ కనిపించింది. దానిని తీసుకొని తలుపులు ఓపెన్ చేసి ఇంటి లోపలికి వెళ్ళినాను. లోపల సీతారాములు కు చెందిన ఒక గదికి తాళం వేసి ఉండగా నా వెంట తెచ్చుకున్న రాడ్ తో అట్టి తాళం పగలగొట్టి లోపలికి వెళ్లాను, వారి ఇంట్లో ఉన్న బంగారం మరియు నగదు దొంగలించినాను, నా పొలం దగ్గరికి వెళ్లి అక్కడే మా పొలం వద్ద ఉన్న ఒక రూమ్ లో దొంగతనం చేసిన సొమ్ములు గల మూటను అక్కడ దాచిపెట్టి తిరిగి ఇంటికి వచ్చాను, అట్టి దొంగలించిన సొమ్మును, అతని పొలం దగ్గరికి వెళ్లి అక్కడే అతని పొలం వద్ద ఉన్న ఒక రూమ్ లో దొంగతనం చేసిన సొమ్ములు గల మూటను అక్కడ దాచిపెట్టి తిరిగి ఇంటికి వచ్చాడు, అని నేరం ఒప్పుకుని తాను దొంగలించిన చూపించినాడు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ హత్తి రామ్, సీఐ మరిపెడ, ఎస్ఐఐ నరసింహుల పేట, సిసిఎస్ ఎస్ఐఐ తాహెర్ బాబా మరియు సిబ్బందిని మరియు పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.
స్వాధీనపరచుకున్న బంగారము వివరాలు:
6 లాకెట్లతో కూడిన నల్లపూసల గొలుసులు, 9 పెద్ద ఉంగరాలు, 12 చిన్న ఉంగరాలు, బంగారపు చేతి పట్టి, బంగారపు చైను, రెండు చెవి చెంప సవరాలు, చిన్న బంగారపు ముద్ద, చెవి కమ్మలు మరియు బుట్టలు, 8 జతల చెవి బుట్టలు, పది జతల చెవి కమ్మలు, బంగారపు హారము ఆకులు, చిన్నచిన్న బిల్లలు, ఒక పుస్తె బిళ్ళ కలిగిన చిన్న కవర్ లు ఉండి, మొత్తం బంగారము 28 తులాలు ఉంటుంది. వాటి యొక్క విలువ రూపాయలు 14,00,000/-
స్వాధీనపరచుకున్న వెండి **వివరాలు** :12) 24 జతల కాళ్లపట్టీలు,13)మూడు జతల కాళ్ళ కడియాలు,14) రెండు జతల వెండి చంద్రహారములు,15) ఎనిమిది వెండి మొలతాడులు,
16) అన్నం వడ్డించే గిన్నెలు-2, చెందాలు-2,17) తాళం గుత్తి-1 గా ఉన్నది, వెండి బరువు సుమారు 4.5 కేజీలు ఉండును. మొత్తం వెండి విలువ సుమారు 3,60,000/- ఉంటుంది. పోలీస్ వారు స్వాధీన పరుచుకున్న సొమ్ము విలువ మొత్తం సుమారు26,50,000/రూపాయలుఉన్నది.స్వాధీనపరచుకున్న నగదు **వివరాలు** :నగదు డబ్బు విలువ 8,90,000/-..పోలీసు వారి విజ్ఞప్తి అందరికీ:- ఊరికి వెళ్లే మిత్రులకు సలహా వేటుకు ఎట్టి పరిస్థితుల్లో బయట నుంచి తాళం వేయకూడదు. లోపలి నుంచి మాత్రమే తాళం వేసుకొని వెళ్ళగలరు

# డిజిటల్ అరెస్టుపై విద్యార్థులకు అవగాహన





జనసముద్రం న్యూస్ భీమారం జనవరి 8:
భీమారం ప్రభుత్వ బిసి వసతి గృహం నందు భీమారం ఎస్సై కె శ్వేత విద్యార్థులకు సైబర్ డిజిటల్ అవగాహన కల్పించారు భీమారం ఎస్సై కె శ్వేత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై ముఖ్యంగా సైబర్ అరెస్టులో పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని కాబట్టి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా విద్యార్థులు కు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# జగత్ సింగ్ ధల్లైవాల్ దీక్షను విరమణ చేయించాలి

## ఏఐకేఎంఎస్ డిమాండ్ కేంద్ర ప్రభుత్వం దిష్టిమో దగ్ధం

మహేబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 8

మహేబూబాబాద్ పట్టణ పరిధిలో మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం పంటల గిట్టుబాటు ధరల సమగ్ర చట్టం (ఎం ఎస్ పి) అమలు చేయాలని పంజాబ్ రాష్ట్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) నాయకులు జగత్ సింగ్ దాల్లైవాల్ గత 45 రోజులుగా ఆమరణ నిరాహారదీక్షనిర్వహిస్తున్నప్రభుత్వంస్పందించకపోవడం నిరసిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.

అనంతరం కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జడ సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ గతంలో




మోడీ ప్రభుత్వము తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని సంవత్సరాల కొద్దీ ఢిల్లీ రాజధాని లో ఆందోళన నిర్వహించడంతో మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గి నల్ల చట్టాలను రద్దు చేస్తూ పంటల గిట్టుబాటు ధరల సమగ్ర చట్టం (ఎం ఎస్ పి)ని అమలులోకి తీసుకువస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని పంజాబ్ హర్యానా ఉత్తర ప్రదేశ్ కు చెందిన రైతులు దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు బయలుదేరుతుండగా వారిని దిగ్బంధనం చేసి ఢిల్లీ సరిహద్దులో అడ్డుకోవడంతో ఎస్ కే యం నాయకులు జగత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం జరిగింది. నేటికి 45 రోజులు కావస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోషణీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా గిట్టుబాటు ధరలు చట్టాం హామీని అమలు చేసి దీక్షను విరమింప చేయించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న భానోత్ నరసింహ చిర్ర యాకన్న గజ్జి లింగన్న అడ్డూరి వెంకన్న తోకల వెంకన్న చింత వెంకన్న రామచంద్ర మురళి మురళీకృష్ణ పర్వత కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ జయంతికి సెలవు కావాలంటూ గోర్ సేన గళం..

మహేబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 8

మహేబూబాబాద్ పట్టణ పరిధిలో గోర్ బంజారా లు ప్రపంచవ్యాప్తంగా ఆరాధ్య దైవంగా భావించే సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ సేన డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించింది. ఈరోజు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు కూడా వినతి పత్రం అందజేశారు.

గత సంవత్సరం ఆప్షనల్ హాలిడే ప్రకటించినా, ఈ సంవత్సరం సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ సేన పట్టుబడుతోంది. "ఊరుకున్నంత వరకే ఊరుకుంటాం, లేదంటే ఉద్యమిస్తాం" అంటూ గోర్ సేన హెచ్చరికలు జారీ చేసింది. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించలేదని, ఈ సంవత్సరమైనా ప్రభుత్వం స్పందించి తెలంగాణలోని గోర్ బంజారాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గోర్ సేన హెచ్చరించింది.



ఈ సందర్భంగా గోర్ సేన రాష్ట్ర కోశాధికారి బోడ హరిలాల్ నాయక్ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా అధ్యక్షుడు బాణోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ.. "సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవు దినంగా ప్రకటించాలనేది గోర్ బంజారా ల చిరకాల స్వప్నం. ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నాం" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుగులోత్ రమేష్ నాయక్, గోర్ సేన టౌన్ అధ్యక్షుడు బానోత్ బాబురావు నాయక్, మానుకోట టౌన్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ గోపి సస్పెన్షన్

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.08)
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:

ఆలేరు మండలం కొలనుపాకలో నిబంధనలకు విరుద్ధంగా 150 ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లను యాదగిరిగుట్ట సబ్ రిజిస్టర్ గోపి రిజిస్ట్రేషన్ చేశారని నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేశామన్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ రవి వివరాలు చెప్పారు.

# విజయ క్రాంతి క్యాలెండరు ఆవిష్కరణ







జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:జనవరి 08 : మండల ఎమ్మార్వో ఆధ్వర్యంలో 'విజయ క్రాంతి' క్యాలెండరు -2025 ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో దిలీప్ కుమార్ మాట్లాడుతూ.... సమాజంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారానికి పాత్రికేయుల కృషి వెలకట్టలేనిది అని అన్నారు. పట్టణంలో ప్రజలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వారధిగా నిలుస్తారని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, ఫోర్త్ ఎస్టేట్ అయినటువంటి మీడియా ఎంతో బాధ్యతగా స్వీయ నియంత్రణతో పని చేస్తుందన్నారు. విజయ క్రాంతి దినపత్రిక బాధ్యతయుతంగా పని చేసి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. విజయ క్రాంతి దినపత్రిక ప్రజల పక్షాన నిలిచి సమాజంలో ప్రత్యేకతను సాధించి దినదినం అభివృద్ధి చెందాలని తెలిపారు. అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్, పోలీస్ స్టేషన్ లో కూడా విజయ క్రాంతి దినపత్రిక-2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, విజయ క్రాంతి రిపోర్టర్ చెరుకు వేణుగోపాల్, పాత్రికేయులు శశిధర్ రెడ్డి, దూడ సందీప్ కుమార్ జావేద్, లక్ష్మీ రాజం, షాహిద్, నంది తిరుపతి, బోనగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు ప్లాట్ల పంపిణీ : అదనపు కలెక్టర్ శ్రీనివాస్





జనవరి 8 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

శివన్నగూడెం రిజర్వాయర్ నందు ముంపుకు గురైన మర్రిగూడ మండలం నర్సిరెడ్డి గూడెం గ్రామ భూ నిర్వాసితులకు చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళీ ఫంక్షన్ హాల్ లో బుధవారం ప్లాట్ల కేటాహింపు కార్యక్రమాన్ని నిర్వహించారు..

ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు హాజరై భూ నిర్వాసితులకు డ్రా పద్ధతిలో ప్లాట్ లను కేటాయించి మాట్లాడుతూ.. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నర్సిరెడ్డిగూడెం గ్రామ 289 భూ నిర్వాసితులకు చింతపల్లి మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లో లే అవుట్ చేసి ప్లాట్ కేటాయించడం జరిగిందన్నారు. లేఅవుట్ను డిస్ప్లేపై చేసి రైతులకు చూపించారు.

ఈ లేఔట్ లో అన్ని వసతులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల నిమిత్తం సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కు, విద్యుత్తు, వాటర్ ట్యాంకులు, అంగన్వాడి భవనం, దేవాలయాలు నిర్మిస్తామని టెండర్ ప్రాసెస్లో ఉన్నందున త్వరలోనే పూర్తి సౌకర్యాలు అందిస్తామని తెలిపారు

.అనంతరంరైతులసలహాలుసూచనలుఅడిగితెలుసుకున్నారు.భూనిర్వాసితులకుడ్రాపద్ధతిలోప్లాట్లనుకేటాయించారు.

.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ఈ ఈ రాములు, డి ఈ కాసిం, ఏ ఈ రఘు, మర్రిగూడ ఎమ్మార్వో శ్రీనివాస్, చింతపల్లి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఆర్ ఐ లు సునీత, రామారావు, మండల సర్వేయర్ రతన్లాల్, రెవిన్యూ సిబ్బంది,ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# మోతి-009 రకం విత్తనంతో సాగు చేసిన మిర్చి రైతు తెల్లబోయిన లింగయ్యకు ఘన సన్మానం

- మోతి-009" విత్తనంతో అధిక దిగుబడి పండించిన రైతు..
- 009 రకం విత్తనం రోగ నిరోదక శక్తి కలిగి ఉంటుంది...
- మోతి -009 విత్తనం పొడవు, మంచి రంగుతో కాస్తుంది...
- మిర్చి కోమ్మ ఎండు కాయ మచ్చను, నల్లిని తట్టుకుంటుంది..
- డిస్ట్రిబ్యూటర్ తోట మహేందర్, కంపెనీ
- టీఎస్ ఎం చెన్న శ్రీధర్..

మహబూబాబాద్.. జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 8

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలో తెల్లబోయిన లింగయ్య అనే రైతు మిరప వ్యవసాయ క్షేత్రంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ ప్రదర్శన క్షేత్రానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సూమారు 250 నుండి 300 మంది సన్న చిన్న కారి రైతులతో పాటు




డిస్ట్రిబ్యూటర్ శ్రీరామ సీడ్స్ - తోట మహేందర్, కంపెనీ ప్రతినిదులు టీఎస్ ఎం చెన్న శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉప్పలపాడు కు చెందిన తెల్లబోయిన లింగయ్య "మోతి-009" తాయో సీడ్స్ కంపెని కోత్త రకం మిర్చి విత్తనాలతో సాగు చేసి అధిక దిగుబడి వచ్చే విధంగా పండించాడని ఆ రైతును ఘనంగా సన్మానించారు. అలాగే "మోతి-009" విత్తనాలు ప్రతికూల వాతావరణాన్ని అదిగమించి ముడుత తెగుల్లను తట్టుకోని, రోగ నిరోదక శక్తి కలిగి కాయ పొడవు, మంచి రంగు, కోమ్మ ఎండు కాయ మచ్చను, నల్లిని తట్టుకోని అధిక దిగుబడులతో లాభాలను ఇచ్చే రకం "మోతి-009" అని తెలిపారు. అలాగే మిరప పంటలో తీసుకోవలసిన మెళుకువలను మరియు జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులందరూ "మోతి-009" రకం మిరప విత్తనాలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి వచ్చే సంవత్సరం మోతి-009 రకం మిర్చి విత్తనాలతో సాగు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎ లు ముద్దొజు విజయ్, ఉపేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్,సిఐను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 08, మధిర మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకల రాజా, మధిర పట్టణ ఉపాధ్యక్షులు దోర్నాల ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శ్రీను తదితరులు బుధవారం మధిర మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్, మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎబివిపి ఆధ్వర్యంలో స్వామి వివేకనంద జీవిత చరిత్ర పోటీ పరీక్ష నిర్వహణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకొని 8,9,10 తరగతుల విద్యార్థులు విద్యార్థినిలతో స్వామి వివేకనంద జీవిత చరిత్ర పోటీ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చొప్పదండి నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయని అన్నారు. విద్యార్థులందరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలన్నారు. అదేవిధంగా దేశ సమాజం పట్ల ఆలోచించాలని విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలన్నారు. దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు.దేశం కోసం పని చేస్తున్నటువంటి విద్యార్థి సంస్థగా దేశం కోసం, దేశ సంస్కృతి సంప్రదాయాల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేసినటువంటి అనేక మంది జాతీయ నాయకుల స్ఫూర్తిని విద్యార్థులలో నింపడం కోసం ఏబివిపి నిరంతరం వివిధ రకాలైన నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపడుతుంది. జనవరి 12న వివేకానంద జయంతి జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా "కలో భారత్" 2025 ఫిబ్రవరి 27న చంద్రశేఖర్ అజాద్ బలిధాన దినోత్సవం సందర్భంగా జాతీయ



అమరవీరులను స్మరించుకునే కార్యక్రమం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, డిసెంబర్ 6న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామాజిక సమరసత దివాస్ కార్యక్రమం సెప్టెంబర్ 5న డా.సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం నవంబర్ 19న వీరనారి ఝాన్సి లక్ష్మీబాయి జయంతి సందర్భముగా స్త్రీ శక్తి దివాస్ పేరున మహిళలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కావున ఇందులో భాగంగా జనవరి 12న స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని ఈ సంవత్సరం "కెలో భారత్ 2025" పేరున పాఠశాల, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు, క్రీడ, సంస్కృతి ప్రోత్సహించే పోటీలను నిర్వహించబడును కావున విద్యార్థులు, కళాశాల యాజమాన్యలు సహకరించి కేలో భారత్ - 2025 విజయవంతం చేయవలసిందిగా కోరారు..

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎబివిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్, జిల్లా ఎస్ఎఫ్డి కన్వీనర్ మునిగాంటి రాజు, టౌన్ ఇన్చార్జి మునిగంటీ వెంకటేష్ , టౌన్ వైస్ ప్రసిడెంట్ పిట్టల శ్రీను, టౌన్ జాయింట్ సెక్రెటరీ జాప కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహా రథయాత్రను జయప్రదం చేయలి

## -సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ,జనవరి 08,

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెడుతున్న చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహాప్రదర్శన విజయవంతం చేయాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, కవి, గాయకుడు మాదిగ ముద్దుబిడ్డ ఏపూరి సోమన్న కళాబృందం రథయాత్ర ప్రారంభమైనది ఈ రథయాత్ర జనవరి 9 సాయంత్రం హుజుర్ నగర్ పట్టణం లో జరగనున్నది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలం,గ్రామం నుండి నా మాదిగ జాతి




ముద్దుబిడ్డలు,యువత పార్టీలకు అతీతంగా జాతి కోసం ప్రతి ఒక్కరూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు డప్పు తీసుకొని హుజూర్ నగర్ పట్టణంలో జరుగు లక్ష డప్పులు వెయ్యి గొంతులు రథయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram